ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 15, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...







అవినీతి పంజా....

ఫైల్ కదలాలంటే నోట్ కొట్టాల్సిందే

ప్రభుత్వ నినాదాలు... క్షేత్రస్థాయిలో శూన్యం

ఆధారాలతో ఫిర్యాదుకు సిద్ధమవుతున్న బాధితులు

# ఇంటికి.. '20కే'

ఆన్లైన్లో అప్లికేషన్... ఆఫీసర్ చేతిలో నిర్ణయం

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 14: ప్రభాతవార్త**

ప్రజలకు సౌలభ్యం కలిగించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ సెల్ఫ్ అసెస్‌మెంట్ సర్వీసులు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పూర్తిస్థాయిలో విఫలమవుతున్నాయని నగర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో అప్లై చేస్తే ఇల్లు పన్నులు, అప్రూవల్, రికార్డులు త్వరగా పూర్తవుతాయి" అని ప్రభుత్వం చెప్పినా, ఫీల్డ్‌లోకి వెళ్లినప్పుడు మాత్రం అవినీతి పంజా గట్టిగా బిగుస్తోంది.

**ఆన్‌లైన్ అప్లికేషన్, కానీ ఆఫీసర్ చేతిలో నిర్ణయం**

ప్రజలు ఆన్‌లైన్‌లో అప్లై చేసిన వెంటనే, సంబంధిత ఫీల్డ్ అధికారిని ఇంటికొచ్చేలా పంపుతున్నారు. ఆ సమయంలో ఆఫీసర్లు సాకులు చెప్పడం మొదలు పెడుతున్నారు. ఇక్కడ కొలతలు తప్పుగా ఉన్నాయి", డాక్యుమెంట్లు పూర్తి కావాలి", ఫోటోలు క్లియర్ కావాలి" అంటూ ఇబ్బందులు పెడతారు. చివరికి పని పూర్తవ్వాలంటే ఇరవై వేలు పెట్టాలి అని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు.

2 లో..



# డబుల్.. ధమాకా

రూ.15లక్షలు పెట్టు... ఇల్లు సొంతం చేసుకో

సగానికి పైగా ఇండ్లను అమ్ముకున్న వైనం....

జోరుగా సాగుతున్న అమ్మకాలు...

ఇల్లు లేక అలమటిస్తున్న అభాగ్యులు...

అమ్మిన ఇండ్లను ప్రభుత్వం పేదలకు ఇవ్వాలంటు విజ్ఞప్తులు...

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

**చింతకాని, ప్రభాతవార్త**

పేదలకు పంచిన ప్రభుత్వం ఇండ్లపై పెద్దలకన్ను పడటంతో కొన్ని లక్షల రూపాయలకు కొనుగోలు చేసి ఇండ్లను సొంతం చేసుకుంటున్నారు... వాస్తవానికిచినుకు పడితే ఇళ్లల్లోకి నీళ్లు చేరి ఉండలేని నిరుపేద అభాగ్యులు ఎంతోమంది ఈ గ్రామంలోనే ఉన్నారు... అటువంటి గుడులేని నిరుపేద కుటుంబాలను వదిలేసి అప్పట్లో ఉన్నటువంటి కొందరు రాజకీయ నాయకులు ఇల్లు ఉన్నటువంటి వారికి ఇల్లును మంజూరు చేయటం .. వారు ఆ ఇళ్లల్లో ఉండకపోగా ఏకంగా అమ్ముకోవటం కళ్ళముందే కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది ఆనాటి ప్రజా ప్రతినిధులు నిరుపేదల కళ్ళల్లో కన్నీళ్లు మిగిల్చారనడంలో

2 లో..



# గిరిజనుల మధ్య గొడవ పెట్టేందుకు.. రాజకీయ కుట్ర

లంబాడోళ్ల జోలికిస్తే ఊరుకునేది లేదు

గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలుకు కలిసి యుద్ధం చేద్దాం

కదం తొక్కిన లంబాడీలు

జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ మహార్యాలీ

భారీగా తరలివచ్చిన లంబాడీ గిరిజనులు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14ః ప్రభాతవార్త**

గిరిజనుల మధ్య గొడవ పెట్టేందుకే రాజకీయ కుట్ర జరుగుతోందని, ఎస్టీ జాబితాలో ఉన్న వారంతా గిరిజన చట్టాల అమలు కోసం కలిసి యుద్ధం చేద్దామని, కొంతమంది రాజకీయ లబ్ధికోసం చేస్తున్న



2వ పేజీలో...

## ఇంటికి 20కే

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల ఆవేదన - లంచం లేకపోతే పని జరగదు

ఒక పౌరుడు తన అనుభవాన్ని పంచుకుంటూ,"ఆన్‌లైన్‌లో అన్నీ పూర్తి చేశాను. కానీ ఆఫీసర్ వచ్చి చిన్న చిన్న తప్పులు చూపించాడు. చివరికి 'ఇక ఫైల్ మిమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా క్లియర్ కావాలంటే ఇరవై వేలు పెట్టాలి' అన్నాడు. ప్రభుత్వ సౌకర్యం వాడుకున్నా చివరికి అవినీతి వలయంలోనే చిక్కుకోవాల్సి వస్తోంది" అని బాధతో చెప్పాడు.

మరో లబ్ధిదారు ఆవేదన వ్యక్తం చేస్తూ, "మేము ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని, ఇష్టానిష్టాలన్నీ వదిలి కష్టపడి డబ్బులు వెచ్చిస్తున్నాం. ఇలాంటి సమయంలో ఇరవై వేల రూపాయలు లంచం పెట్టమంటారా? ఈ పరిస్థితి పేదలకు మరింత భారమవుతోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

**అవినీతి బహిరంగ రహస్యం**

ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం, లంచం పెట్టనివారి ఫైల్స్ నెలల తరబడి పెండింగ్‌లో ఉంచేస్తారు. అయితే డబ్బులు ఇచ్చిన వెంటనే ఒక వారం లోపలే ఫైల్ క్లియర్ అవుతుంది. ఇది బహిరంగంగానే జరుగుతోంది. ఆఫీసర్లు కూడా ఎలాంటి భయం లేకుండా ప్రజలతోనే నేరుగా లావాదేవీలు చేస్తున్నారు" అని వాపోతున్నారు.

**ప్రభుత్వ నినాదాలు ఎక్కడ?**

ప్రభుత్వం తరచుగా 'అవినీతి నిర్మూలన', 'పారదర్శక పాలన' అంటూ పెద్ద పెద్ద నినాదాలు చేస్తోంది. కానీ గ్రౌండ్ లెవెల్‌లో మాత్రం ఇంటికి ఇరవై వేలు పెట్టకపోతే ఫైల్ కదలదు అనే పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ప్రశ్నిస్తున్నారు:ఆన్‌లైన్ సిస్టమ్ ఉపయోగం ఏమిటి, లంచం మళ్లీ ఇవ్వాల్సి వస్తే?ప్రజలకు సౌకర్యం కోసం తెచ్చిన టెక్నాలజీని సిబ్బంది డబ్బు వసూలు సాధనంగా మార్చుకోవడం ఎందుకు సహిస్తున్నారు?కార్పొరేషన్ అధికారులపై ఎవరూ చర్య ఎందుకు తీసుకోవడం లేదు?

**ఆధారాలు సిద్ధం చేస్తున్న ప్రజలు**

ఈ దోపిడీపై విసిగిపోయిన కొంతమంది ప్రజలు ఇప్పుడు ఆఫీసర్లు డిమాండ్ చేస్తున్న లంచాలను వీడియోలు, ఆడియోల రూపంలో రికార్డ్ చేయడానికి సిద్ధమవుతున్నారు. "ఇక భయపడటం మానేశాం. అధికారులపై ఆధారాలతో పాటు నేరుగా ఉన్నతస్థాయికి ఫిర్యాదు చేస్తాం" అని వారు హెచ్చరిస్తున్నారు.

**అధికారుల స్పందన లేనే లేదు**

ఈ విషయం పై కార్పొరేషన్ అధికారుల స్పందన కోసం ప్రయత్నించాం. అయితే, సంబంధిత విభాగం అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. మరికొందరు తప్పించుకునే సమాధానాలు మాత్రమే ఇచ్చారు. ప్రజలు మాత్రం ఈ అవినీతి రహితంగా తమ ఫైల్స్ క్లియర్ చేయాలని పట్టుబడుతున్నారు.

## సర్పాల విడుదలకై ప్రాణధార

**- ఆదివారం అడవి బాట**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 14ః ప్రభాతవార్త





కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఇళ్లల్లో పట్టిన ఐదు సర్పాలను ఆదివారం ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు జిమ్ సంతోష్ నిర్మానుష్య అడవి ప్రాంతంలో వదిలారు, వాటిలో నాలుగు నాగుపాములుగా పిలువబడే విషపూరిత "నాజా నాజా" లు కాగా ఒకటి జర్రిపోతుగా పిలువబడే విషరహిత "రాట్ స్నేక్" ఉన్నట్టు సంతోష్ తెలిపారు. తన 15 సంవత్సరాల స్నేక్ రెస్క్యూ అనుభవంలో ఈ సంవత్సరం పట్టిన సర్పాలే అధికం అని రాత్రి పగలు, ఎండ వాన అని తేడా ఉండదని సంతోష్ వివరించారు.రైతు నేస్తాలైన సర్పాలకు అదేవిధంగా జనాలకు మేలు చేయడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ తో పాటు శ్రీకాంత్ బబ్లూ పాల్గొన్నారు.

## డబల్.. ధమాకా...

(మొదటి పేజీ తరువాయి..)

సందేహం లేదనిపిస్తుంది ఇండ్లు ఉన్నటువంటి వారికి మరల డబల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వటం ఆ డబల్ బెడ్రూం ఇల్లు కేటాయించిన దగ్గర్నుంచి వారు అట్టి ఇళ్లల్లో ఉండకపోవడమే కాకుండా ఏకంగా 10 నుంచి 15 లక్షల రూపాయల వరకు జోరుగా అమ్ముకుంటున్న దుస్థితి మండల పరిధిలోని వందనం గ్రామంలో ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది వివరాలు మేరకు మండల పరిధిలోని వందనం గ్రామంలో ఆనాడు టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 55 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది... ఇదే అదునుగా భావించిన ఆనాటి ప్రజా ప్రతినిధులు గ్రామం లో ఇండ్లు ఉన్న వారికి ఇండ్లు ఇప్పారంటే రహస్య ఒప్పందలు కుదుర్చుకున్నారనీ బలంగా విమర్శలు వెలివెత్తుతున్నాయి అంతేకాకుండా ఈ క్రమంలో అప్పట్లో ఒక్కొక్కి ఇంటికి లక్ష నుంచి రెండు లక్షలు వరకు కూడా డిమాండ్ చేసి డబుల్ బెడ్రూం లబ్ధిదారుల దగ్గర ఓ రాజకీయ నాయకుడు వసూళ్లకు పాల్పడినట్లు కూడా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి... అలా ఇచ్చిన ఇళ్లలో సగానికి పైగా లబ్ధిదారులు అట్టి ఇండ్లలో ఉండకపోవడమే కాకుండాప్రస్తుతం అట్టి ఇండ్లను 10 నుంచి 15 లక్షలు మేరకు బయట వ్యక్తులు అమ్ముకుంటున్న దౌర్భాగ్యం నెలకొందని



గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలు ఇండ్లు లేక నానా అవస్థలు పడుతున్నామని వర్షం వస్తే ఇండ్లలోకి నీళ్లు చేరి ఉండలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో మేము దళితులు ఉన్నామని అటువంటి పేదలను వదిలేసి ఇండ్లున్నటువంటి వారికి ఇచ్చి కనీసం వాళ్ళు ఉండకపోగా.. అమ్ముకోవడం జరుగుతుందని వారు వాపోతున్నారు ఇట్టి విషయంపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అమ్మిన ఇండ్లను కొనుగోలు చేసిన వారి దగ్గర నుంచి అదే విధంగా ఇండ్లు ఉన్న గాని ఇండ్లు తీసుకున్న వారి దగ్గర నుంచి తిరిగి ఇండ్లను ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకొని గ్రామంలో ఉన్న ఇల్లు లేని నిరుపేద అభాగ్యులకు ఇండ్లను మంజూరు చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు

**విచారించి.. చర్యలు తీసుకుంటా**

**: తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి**

వందనం లో పేదలకు పంచిన డబల్ బెడ్రూం ఇండ్లను కొందరు అమ్ముకుంటున్న విషయంపై "వార్త ప్రతినిధి" తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వ పేదలకు ఇచ్చినటువంటి డబల్ బెడ్రూం ఇల్లులను అమ్మటానికి గాని కొనటానికి వీలులేదని ఎవరు అమ్మినా గానీ కొన్నా గాని చట్టరీత్యా నేరమని దీనిపై పూర్తిస్థాయిలో విచారించి అట్టి వారిపై చర్యలు తీసుకుంటాననని ఆయన తెలిపారు

## గిరిజనుల మధ్య గొడవ పెట్టేందుకే రాజకీయ కుట్ర

(మొదటి పేజీ తరువాయి..)

దుష్ప్రచారాలను వెంటనే మానుకోవాలని లంబాడీ బంజారా నాయకులు గళం విప్పారు. గిరిజనలలో ఉన్న అనేక తెగలో లంబాడి తెగనుఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోయ తెగ వర్గం చేస్తున్న దుష్ప్రచారాన్ని సమాజానికి తెలియజేసేందుకు లంబాడి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించాము. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్. బస్టాండ్. ఏరియా మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు మహా ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..... భారత రాజ్యాంగం మాకు కల్పించిన హక్కుతోనే మేము ఎస్టీలుగా రాజ్యాంగబద్ధంగా గుర్తించామని. అది సక్రమమే కానీ అక్రమం కాదని కోయ సోదరులు అర్థం చేసుకోవాలని వారు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఈ కేసును కొట్టేయడం జరిగిందని కోయ



సోదరులు గమనించాలని కోరుతున్నాము. రాజకీయ లబ్ది కోసం ఎవరో కుట్ర చేస్తే అన్నదమ్ములుగా కలిసి ఉన్న మనం వారి మాటలను నమ్మి ఆగం కావద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను మనమందరం గౌరవించాలని చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి దిశా నిర్దేశం చేసుకోవాలని పేర్కొన్నారు. లంబాడీల మనోభావాలను దెబ్బతీసే విధంగా తరచుగా మాపై దుష్ప్రచారం చేస్తే లంబాడి సమాజం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నుండి గిరిజనులకు రావాల్సిన వాటా కోసం అన్నదమ్ములై కలిసి గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించబడుతున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారని. ఆ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసం ఉపయోగపడేలాగా కార్యచరణ చేపట్టి నిధులను సాధించుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక వైపు ఆదివాసీలతో సమావేశాలు ఇంకొక వైపు లంబాడీ ప్రజా ప్రతినిధిలతో సమావేశాలు నిర్వహించటం సమస్య పరిష్కారం చేయకపోగా ఎవ్వరికీ చెప్పాల్సింది వారికి చెప్పి ఆదివాసులు లంబాడీ లు రోడ్లు ఎక్కి కొట్టుకునేల చర్యలున్నాయని ఆరోపించారు, ఇంకా మా సామాజిక వర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పరోక్షంగా భయపెట్టడం కాదు సీఎంకు చిత్తశుద్ధి ఉంటే వారి పార్టీ లో ఉన్న భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు గారిని సోయం బాపూరావు గారిని పిలిచి కేసును ఉపసంహరించు కునేలా చేసే అవకాశం ఉండగా ఎందుకు కావాలని ఈ సమస్యను పెద్దదిగా చేస్తున్నారని ప్రశ్నించారు తెల్లం వెంకట్రావ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికు ప్రధాన అనుచరుడు తానే వెనుక ఉండి ప్రోత్సిస్తున్నాడనే మా సమాజం భావిస్తుంది కాంగ్రెస్ పార్టీ వైఖరి చెప్పండి అని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్,సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ ,జాక్ నాయకులుమాజీ చైర్మన్ వీరు నాయక్ ,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ లాల్సింగ్ నాయక్, రమేష్ రాథోడ్ టీజీ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్. టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈరు నాయక్, భాస్కర్ నాయక్ ,బాబులాల్ నాయక్ ,బాలకృష్ణ నాయక్ ,రాములు నాయక్ చందర్ నాయక్ ,లాలూ. బానోత్ రాములు నాయక్ లైవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్.జంకి లాల్ నాయక్, గుగులోత్ మోహన్ నాయక్. కాన్షిరాం, సురేష్ నాయక్, మాలోత్ విజయ్, లావుడియా వెంకటేశ్వర్లు శ్రీను .కేశవ్ నాయక్, జయరాం,గుగులోత్ భద్రు నాయక్, కుశ నాయక్. దేవిలాల్, రవి బానోత్. చందర్ నాయక్. భూక్యా మంగీలాల్ నాయక్ తదితరులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జలగం పరామర్శ



*తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

అనారోగ్యంతో మృతిచెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు సరికొండ హనుమాయమ్మ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జలగం ప్రసాదరావు పరామర్శించారు. దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు సరికొండ పాండురాజు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుటుంబానికి ఆత్మీయంగా ఉండేవారు. దీంతో ఆయన కుమారుడు అయిన జలగం ప్రసాదరావు ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి హనుమాయమ్మ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని, కుటుంబ సభ్యులతో వాపోయారు. ఈ కార్యక్రమంలో కాపా రామారావు, కాపా సుధాకర్, కుటుంబ సభ్యులు రమేష్ రాజు, సురేష్ రాజు, హరీష్ రాజు, నరేష్ రాజులతో పాటు షేక్ అక్బర్, భూక్యా అంజయ్య, షేక్ అక్బర్, గుండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి సేవలు అభినందనీయం ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు

*తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*



సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సెంటర్లలోని పిల్లలకు కుర్చీలు, తాగునీటి క్యాన్‌లు పంపిణీ చేయడం అభినందనీయం అని ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు కొనియాడారు. ఆదివారం గొల్లగూడెం గ్రామంలో అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు ఏనుగు శివరాఘవ తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం అని, ఈ సందర్భంగా నిర్వాహకులను సురేష్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌బాబు, శివ రాఘువ, మాలతి దాస్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదేళ్ళ సుదీర్ఘ పోరాటానికి విజయం నూతనంగా మత్స్య సోసైటీ ఏర్పాటు. 64 మందికి సభ్యత్వం




*నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

ఎట్టకేలకు ఐదేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత అప్పల నరసింహా పురం గ్రామంలో మత్స్యపారిశ్రామిక సం ఘం నూతనంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని చెరువు కు సొసైటీ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి సహకరించాలని గత ఐదేళ్లుగా పోరాటం చేశారు. సుధీర్ఘ పోరాటం తర్వాత ప్రభుత్వం మత్స్యశాఖ గుర్తించింది. గ్రామానికి చెందిన 64 మందికి సభ్యత్వంను అందించారు. కొత్తగా సొసైటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మత్స్యకారులు చెరువు వద్ద సంబురాల జాతర నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. మహిళలు బోనాలు ఎత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికాభివృద్ధి సాధించేందుకు సొసైటీ ని ఏర్పాటు చేసి తమకు సహకరించిన మత్స్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు తోట వీరభద్రయ్య, శీలం వెంకటేశ్వర్లు, శీలం వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, బొమ్మకంటి చలమయ్య, చిన్నా, శీలం శ్రీనివాసరావు, నాగార్జున పాల్గొన్నారు.

## మధ్యం మత్తులో హాస్టల్ విద్యార్థుల పై వాచ్ మెన్ ప్రతాపం!

### !బురదలో ఆడుతున్నారంటూ పదుల సంఖ్యలో విద్యార్థులను చితకబాధాడు!!

### ప్రశ్నించిన తల్లిదండ్రులకు దురుసుగా సమాధానం





*.పెనుబల్లి,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :*


వర్షంలో కబడ్డీ ఆడుతున్నారని నెపంతో విద్యార్థులను చితకబాదిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనుబల్లి మండల కేంద్రంలోని వి.ఎం.బంజర్ ఎస్సీ హాస్టల్ కు చెందిన వంట మనిషిఆదివారం చితకబాదాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి సెలవు దినం కావడంతో విద్యార్థులు ఆవరణలో ఆటలాడుకుంటున్నారు. ఇది గమనించిన వంట మనిషి విద్యార్థులు బురదలో ఆటలాడుతున్నారంటూ కర్ర పుచ్చుకొని విద్యార్థులను చితకబాదాడు. కొందరు విద్యార్థులకు మొహంపై వీపుపై వాతలు తేలాయి. వాచ్ మెన్ చేతిలో దెబ్బల తిన్న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి రప్పించుకున్నారు. పిల్లల ఒంటిపై దెబ్బలు చూసి విద్యార్థులు తల్లిదండ్రులు బోరున విలపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మందలించకుండా కర్ర తీసుకొని ఇష్టం వచ్చినట్లు కొట్టడం ఏమిటని వాపోతున్నారు. ఇతను నిత్యం తాగి వస్తున్నాడు అంటూ విద్యార్థులు ఫిర్యాదు చేశారు. మధ్యం మత్తులో బండబూతులు తిడుతున్నాడు అని అనేక మంది విద్యార్థులు విలేకరుల దృష్టికి తీసుకొచ్చినారు. విద్యార్థులపై వాచ్ మెన్ చేయి చేసుకోవడం పట్ల ఎస్సీ హాస్టల్ వార్డెన్ ను చరవాణి ద్వారా మీడియా ప్రశ్నించగ విద్యార్థులను విచారించి వాచ్ మెన్ పై చర్య తీసుకుంటానని హాస్టల్ నిర్వాహకుడు తెలిపారు

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన మాజీ మంత్రి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు



ప్రారంభించారు. భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దామోదర్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా హృదయ నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో జీవించి రాజకీయరంగంలో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచా రు. పండుగ వాతావరణం లో కోలాహలంగా నిర్వహించిన దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు చామంతుల విశ్వనాథం, చల్ల మల్లయ్య, నల్లమోతు వెంకట నరసయ్య, మాలోత్ సరిరామ్ నాయక్, బి.అనురాధ, డి.నాగలక్ష్మి మ్మ, ఆలోత్ శివ, దేవేండ్ల రామకృష్ణ, దొడ్ల వేణు, సిరిపురపు కోటయ్య, వరికొల్లు సైదులు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి శేషగిరిరావు, ఇట్టా శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వర్లు, అజ్మీర రాందాస్ నాయక్, గండు సాగర్, అజ్మీర శివ, బి.రాజేష్, జి.గోపి, మాలోత్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

### భక్త మండలి అధ్యక్షులు శివాజీ కి మాతృవియోగం





*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి కి చెందిన శతాధిక వృద్ధురాలు గొట్టుపర్తి రంగమ్మ (101) శనివారం రాత్రి మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, నాగభూషణరావు కుమారులు ఉన్నారు. నిత్యం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే రంగమ్మ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ప్రము ఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్, పలువురు రాజకీ యనాయకులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తర లివచ్చి ఆదివారం నివాళుల ర్పించారు. రంగమ్మ మృతి తీరని లోటు అని, వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, ఉపాధ్యాయు డు ఆంగోత్ రమేష్, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, మంద్రు పుల్లయ్య, దీవెల రామ నర్సయ్య, కొర్ర రాములు, అమి రిబోయిన తిరపయ్య, అజ్మీర లక్ష్మణ్, బై రోజు శ్రీనివాసచారి, పెరుగు సైదులు, మహంకాళి రామ నరసయ్య, నాగు బండి హనుమంతరా వు, కేశగాని నాగయ్య, గాదె నాగయ్య, బండి శ్రీను, గుగ్గిళ్ళ రవి, భూక్య నరేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

## నా కుమారుడిని నిర్బంధించి దాడికి పాల్పడుతున్నారు పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదు.

### ప్రముఖ వ్యాపారి చేకూరి సత్యంబాబు సతీమణి నాగేంద్రమ్మ.

*ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.*



కుటుంబ కలహాల నేపథ్యంలో తన పెద్ద కుమారుడిని నాలుగు రోజులుగా నిర్బంధించి కొందరు వ్యక్తులు చిత్రహింసలకు గురి చేస్తున్నారని ప్రముఖ వ్యాపారి సత్యంబాబు సతీమణి చేకూరి నాగేంద్రమ్మ ఆరోపిస్తున్నారు. ఆదివారం స్థానిక కిన్నెర రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.. ఖమ్మం జిల్లాలో పలు వ్యాపార సంస్థలు నిర్వహించిన తన భర్త చేకూరి సత్యంబాబు గత ఏడాది డిసెంబర్ లో మరణ వాంగ్మూలం రాసి ఆత్మహత్యకు పాల్పడ్డారని, గత కొన్ని ఏళ్ళు గా తన కుమారులు శ్రీధర్, శేఖర్ల మధ్య ఆస్తుల విభేదాలు నెలకొన్నాయని , దీనిలో భాగంగా తన చిన్న కుమారుడైన శేఖర్ తన అత్తింటి వారితో కలిసి ఆస్తులు రాసివ్వాలంటూ తన పెద్ద కుమారుడు శ్రీధర్, తనను వేధింపులకు దిగుతున్నారని నాలుగు రోజుల క్రితం తన పెద్ద కుమారుడు ఇంటిలోకి కొందరు వ్యక్తులు బలవంతంగా చొరబడి, దాడులకు పాల్పడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని నాగేంద్రమ్మ ఆరోపించారు. ఈ విషయమై తాను ఈనెల 12వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశానని వారు పట్టించు కోవడం లేదంటూ ఆరోపించారు. తనను, తన పెద్ద కుమారుడు శ్రీధర్ ను చంపి వేసేందుకు ప్రయత్నిస్తున్నారని తమను కాపాడాలంటూ వేడుకున్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రమణారెడ్డి

*కూసుమంచి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) :*

ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రమణారెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉద్యోగస్తుల సమస్యలపై చురుకుగా పరిష్కరిస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఇరిగేషన్ ఉద్యోగస్తులు అందరూ కలిసి రమణారెడ్డిని ఎన్నుకున్నారు. పాలేరు గ్రామానికి చెందిన దాసరి వాసుదేవరాజు ఉపాధ్యక్షులుగా ఎన్నికైయ్యారు. ఎన్నిక పత్రాన్ని రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదల శ్రీనివాసరావు, టీఎన్జీవో ఎలక్షన్ ఆఫీసర్ బెజ్జంకి ప్రభాకరాచారి ఎన్నిక పత్రాన్ని అందజేశారు.

# ప్రభుత్వాలు లంబాడీల వైపా.. ఆదివాసీల వైపా...

- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి
- ఆదివాసి సంఘాల నాయకుల డిమాండ్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల వైపా.. ఆదివాసీల వైపా.. సమాదానం చెప్పాలని, ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకు ఆదివాసీ సంఘాలు చేపట్టే ఉద్యమాలు ఆగవని, పలువురు దుమ్ముగూడెం మండల ఆదివాసీ సంఘ నాయకులు అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో తొలగించాలని, ఆదివాసీ ఐక్య సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం దుమ్ముగూడెం మండలంలో ర్యాలీని తలపెట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ సంఘా నాయకులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీ సంఘాలు చేపట్టిన ర్యాలీని విఫలం చేయాడానికి ప్రయత్నించినంత మాత్రన ఉద్యమాలు ఆగవని, ఆదివాసీల న్యాయమైన ఉద్యమానికి ప్రభుత్వాలు కుట్రలు చేయడానికి సరికాదన్నారు. నిజమైన ఎస్టీలైన ఆదివాసీలపైన ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమ చూపుతూ, దొడ్డి దారిన ఎస్టీలో వచ్చిన వలస లంబాడీలపై ప్రేమ చూపడం ఎంతవరకు సమజసం అని వారు ప్రభుత్వాలను ప్రశ్నించారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంత వరకు ఉద్యమాలు ఆగవని అన్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో ఆదివాసీల ఐక్యమై భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు రేసు ఆదినారాయణ మూర్తి, కొర్స రామచంద్రయ్య, ముర్రం వీరభద్రం, వరస ముద్రాజ్, తెల్లం రామకృష్ణ, సోయం కామరాజు, కుంజ శ్రీనివాస్, కొమరం దామోదర్‌రావు, సొందె మల్లు దొర, కణికి రాముడు, రేసు లక్ష్మీ పలువురు ఆదివాసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్ల సమ్మెకు మద్దతిచ్చిన ఆదివాసి సంఘాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



గత మూడు రోజుల నుండి గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్లు చేస్తున్న సమ్మెను ఆదివారం ఆదివాసి సంఘ నాయకులు సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు కోరారు. అట్టి వర్కర్లకు గత 6 నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది పడుతూ చాలి చాలని జీతాలతోటి ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించే దిశగా ఉన్న వర్కర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాల వర్కర్లపై ప్రభుత్వాలు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తు చిన్నచూపు చూస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆ యొక్క కష్ట జీవులకు ఏ గ్రేట్ స్కేల్, అట్టి ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారే ప్లేస్‌లో ఆ మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు వారి యొక్క సమ్మెను విరమించుకోకపోతే మీ ప్లేస్ లో ఇంకొకరిని కొత్త వారిని నియమిస్తాము అనే బెదిరింపులు చేయడం సరి కాదని, ఎటువంటి బెదిరింపులు చేసిన ఉద్యమ పోరాటం ఆపే ప్రసక్తే లేదని, అవసరమైతే రోడ్డెక్కి ధర్నాలకు సిద్ధం కావలసిన తరుణం ఉందని, ఆదివాసి సంఘాలు సపోర్ట్ ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి రాష్ట్ర నాయకులు ముర్రం వీరభద్రం, వరస ముద్రాజ్, తెల్లం రామకృష్ణ, ఏఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజ్, ఏఎస్పీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర, జిల్లా గౌరవ అధ్యక్షులు రేసు ఆదినారాయణమూర్తి, కొరస రామచంద్రయ్య, ఆదివాసీన మండల నాయకులు కాటబోయిన శీను, ప్రసాద్, రేసు నాగయ్య, రేసు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ సెటిల్ స్టేడియం పిచ్చి మొక్కలు, బురద

- బురదలో షటిల్ ఆడుతూ నిరసన
- ఎన్నికల సమయంలో హడావిడిగా భూమి పూజ
- తక్షణమే పనులు ప్రారంభించాలి
- నూతన కాలనీల నిర్మాణం చేపట్టాలి
- ఐఎన్టీయూసీ మిత్ర పక్షాలు డిమాండ్



బూర్గంపహాడ్/ సారపాక, సెప్టెంబర్ 15 ,ప్రభాతవార్త:

ఎన్నికల ముందు యాజమాన్యం గుర్తింపు సంఘం కుమ్మక్కై సంవత్సరం క్రితం భూమి పూజ చేసిన ఇండోర్ షటిల్ కోర్ట్ పిచ్చి మొక్కలతో బురదమయంగా ఉన్న ప్రదేశంలో ఆదివారం షటిల్ ఆడుతూ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు వినుత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం కార్మికులను మభ్యపెడుతూ ఆనాడు శంకుస్థాపన చేసిన ఇండోర్ షటిల్ కోర్టు అంతర్జాతీయ ప్రమాణాలతో గుర్తింపు సంఘం కట్టించిన ఇండోర్ షటిల్ కోర్టు యావత్ ప్రపంచం గర్వించే స్థాయిలో ఉంది అని చెప్పటానికి ఈ బురద పిచ్చిమొక్కలే నిదర్శనం అన్నారు. కావున కార్మిక సోదరులు ఇప్పటి కైనా అర్థం చేసుకోవాలని ఇది ముమ్మాటికి గుర్తింపు సంఘం ఎన్నికల స్టంట్ అని దీనికి వత్తాసు పలుకుతున్న మార్వాడి ముసుగులో ఉన్న కార్పొరేట్ యాజమాన్యం ఇకనైనా సిగ్గు తెచ్చుకుని పనులు ప్రారంభించాలని యాజమాన్యానికి కోరుతున్నామన్నారు అదేవిధంగా 29 కార్మిక కుటుంబాలను ఖాళీ చేయించే శ్రద్ధ నూతన కాలనీలు నిర్మించేందుకు చూపించాలని హితవు పలికారు. గుర్తింపు సంఘాన్ని యాజమాన్యన్నీ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ద్వారా తాము కోరేది నిరుపయోగంగా ఉండి శిధిలావస్థకు చేరిన కాలనీలని కార్మికులకు ఎలా కేటాయిస్తారు అని ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీలోకి డ్రైనేజ్, వర్షపు నీరు ప్రవేశించి అధ్వానంగా ఉండి, రీపేర్ చెయ్యటానికి కూడా పనిచెయ్యవని ప్రక్కకు పెట్టిన కాలనీల ను ఇప్పుడు కార్మికులకు ఎలా కేటాయిస్తారు అని అన్నారు. కొత్త కాలనీల నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు అని కాలనీల నిర్మాణం జరిగే వరకు ప్రతిదానికి ఐటిసి కుటుంబం, మనమంతా ఒక ఫ్యామిలీ అనే యాజమాన్యం, తాత్కాలికంగా అయిన మేనేజర్స్ కాలనీ లో ఖాళీగా ఉన్న కాలనీ లోకి షిఫ్ట్ చెయ్యండి లేదా మీకు చిత్తశుద్ధి ఉంటే త్వరతిగతిన ఒక బ్లాక్ పూర్తి చేసి కనీసం 30 మంది సీనియర్లను అక్కడికి తరలించి ఖాళీ అయిన వాటిల్లో ఈ కార్మికులకు కేటాయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేవలం మీ పబ్లిసిటీ స్టంట్ కోసం, మీ ఫొటోలు పోజులకోసమే కార్మికులను బలి చెయ్యొద్దు అని గుర్తింపు సంఘాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# భగవాన్‌దాస్ కాలనీలో దసరా మహోత్సవాలకు రంగం సిద్ధం..

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:



భద్రాచలం మండలంలోని భగవాన్‌దాస్ కాలనీ, గోల్డ్ స్మిత్ కాలనీల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. భగవాన్ దాస్ కాలనీలోని కుంజా ధర్మ ఇంటి వద్ద ఈ నెల సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 4 వరకు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరగనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు, కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావనలను పెంపొందించేలా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా, మూడా హరినాథ్, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణప్రియ, భక్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# భారతి విజయం కవి గాయక సమ్మేళనం


బూర్గంపహాడ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరువెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరయ్య స్వగృహంలో ఆదివారం పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "భారతి విజయం" పేరుతో కవి గాయక సమ్మేళనం కవి మాల్యశ్రీ కి ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ "తెలుగు భాషా, సాహిత్యాలు సుసంపన్నమైనవి. సుందరమైనవి. ఇటువంటి మహోన్నతమైన జాతి సంపద అయిన భాషను సాహిత్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. పిల్లల్లో మానవీయ విలువలు సత్యం, ధర్మం, నీతి, న్యాయం నింపే సాహిత్యాన్ని కవులు రాయాలి. తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, ప్రేమ అభిమానాలు కలిగించే కవిత్వం కవులు రాయాలని పిలుపునిచ్చారు. కవి మాల్యశ్రీ మన్య భారతం అనే మహా గ్రంథాన్ని రచించి భద్రాద్రి ఆ ప్రాంతానికి వన్నెతెచ్చారు అని కొనియాడారు. ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ మాట్లాడుతూ అమెరికాలో ఉన్న డాక్టర్ రాజా శ్రీకృష్ణ, డాక్టర్ గాయత్రి దంపతులు, తాళ్లూరి జయశేఖర్, నీలిమా దంపతులు, డాక్టర్ గొట్టిపాటి అనిత ,ప్రవీణ్ దంపతుల సహకారంతో ట్రస్ట్ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామని" అన్నారు. ఆనాడు శ్రీకృష్ణదేవరాయలు భువన విజయం పేరుతో అష్టదిగ్గజాలను పోషించారు. ఈనాడు అభినవ శ్రీకృష్ణదేవరాయల బిరుదాంకితులు పంచాక్షరయ్య "భారతీ విజయం".. పేరుతో అష్టదిక్కులలో ఉన్న కవులను పోషించటం శుభదాయకమని సభాధ్యక్షత వహించిన శతక కవి చిగురుమళ్ళ శ్రీనివాస్‌అన్నారు. కవి మాల్యశ్రీ తోటి పాటు 15 మంది కవి గాయకులకు ఘనంగా సత్కారాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బిక్కసాని శ్రీనివాస్, తిప్పన సిద్ధులు, దేశప్ప, ఎల్ఎంఎల్ సూర్యనారాయణ, సి వి కే రమణ, చింతూరి వెంకట్రావు వంటి ప్రముఖులతో పాటు కవులు చిట్టే లలిత, తాతోలు దుర్గాచారి, కివివిఎస్ మూర్తి, జీవ, తిరుమలరావు, కేసబోయిన ప్రసాద్, బాలాజీ రాజు,వాణి, దుర్గాప్రసాద్, పూర్ణిమ, దుర్గా కోమలి, కే నాగలక్ష్మిలు పాల్గొన్నారు.

# యూరియా సంక్షోభం...

**కొత్తగూడెం సెప్టెంబర్ ప్రభాతవార్త:**



వర్షాకాలం పంటలు (ఖరీఫ్) సీజన్‌లో యూరియా సంక్షోంభం రైతులకు తీవ్ర సమస్యను తెచ్చి పెట్టిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. యూరియా కీలకమైన నత్రజని ఎరువు, పత్తి, వరి, మొక్కజొన్న వంటి పంటలకు అవసరం అనడం కంటే అత్యవసరం అని చెప్పవచ్చు. ఈ సంక్షోభం చిన్న, సన్నకారు రైతుల జీవనాధారాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ఆహార భద్రత, వ్యవసాయ ఉత్పాదకత దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తుంది. ముఖ్యంగా గిరిజన రైతులు చిన్న సన్నకారు రైతులు సరైన సమయంలో ఎరువులు వేయకపోతే పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. ఇది ఆహార ధరల పెరుగుదలకు, ఒత్తిడికి దారి తీస్తుంది. రైతులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియాను చేయవలసి వస్తోంది. రైతులు పీఏసీఎస్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడుతున్నారు కానీ చాలా మంది ఖాళీ చేతులతో వెనక్కి తిరిగి వెళ్తున్నారు. ఒకటి లేదా రెండు బ్యాగులు మాత్రమే పొందుతున్నారు.

## - తెలంగాణలో ఉవ్వెత్తున నిరసనలు...

ప్రతీ రోజు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రాజకీయ నాయకులు ఇంటిముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళనలు, నిరసనలు, ఒత్తిళ్లు చేస్తున్నారు. మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, సిరిసిల్ల ఆసీఫాబాద్, సిద్దిపేట మొదలైన జిల్లాల్లో ధర్నాలు, గొడవలు, ఇలా ఒక్కోచోట ఒక్కో రకమైన నిరసనలు తెలియజేస్తునార్నరు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జుట్టుపట్టుకొని కొట్టుకోవడాలు చూసిన మనం ఇప్పుడు పీఏసీఎస్ కేంద్రాల వద్ద ప్రతీ రోజూ మహిళలు కొట్టుకోవడాలు, గత వారం నుంచి చూస్తున్నాము. ఎంత మంది స్పృహ తప్పి పడిపోయారు... కొంత మందికి ఫిడ్స్ రావడం కూడా చూశాము. మగవాళ్లు సైతం తలలు పగలగొట్టుకున్నారు. గత ఐదు రోజులుగా ఇలాంటి సందర్భాలు చూస్తున్నాం. మహబూబాబాద్‌లో ఒక వికలాంగ రైతు గాయాలతో ఆస్పత్రి పాలుకావడం మనం చూశాం.

## - రైతులలో సామాజిక అసమానతలు...

ఆధార్ కార్డు లేదా పాస్‌బుక్ లేని గిరిజన రైతులు సబ్సిడీ యూరియాను పొందలేక పోవడం, రాజకీయ నాయకులకు, ధనవంతులకు యూరియా కొరత లేదు అని అనేక ఆరోఎపణలు ఉన్నాయి. సంపన్న వర్గాల ప్రాధాన్యత పొందుతున్నారు అని ఆరోపణలు కూడా లేకపోలేదు. ఊరియా సంక్షోభంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. సమస్యలు పరిష్కరించడం కోసం ఎవరూ కృషి చేయడం లేదు.

## - తెలంగాణలో యూరియా సంక్షోభానికి అనేక కారణాలు...

తెలంగాణ రాష్ట్రానికి 10.50 లక్షల మెటిక్ర్ టన్నుల యూరియా అవసరం ఉంది. అయితే కేంద్రం 9.9 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించినప్పటికీ ఈ ఏడాది ఆగస్టున కేవలం సుమారుగా 5.5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయబడింది. ఉత్పత్తి, పంపిణీ, దిగుమతులు, వ్యవసాయేతర రంగాలకు డైవర్షన్, ట్రాన్స్‌పోర్టు, బ్లాక్ మార్కెట్, అధికంగా ఎరువుల వినియోగం పెంచడం, ధనిక రాజకీయ నాయకుల పక్షపాత బుద్ధి వగైరా.. ఉన్నాయి.

## - తెలంగాణలో బ్లాక్ మార్కెటింగ్ సమస్య...

అక్రమ డైవర్షన్ తెలంగాణలో బ్లాక్ మార్కెటింగ్‌ను పెంచింది. ఇది వాస్తవం సబ్సిడీ ధర రూ.267 ఒక బ్యాగుకు కానీ ఎక్కువ ధరలకు రూ.400 నుంచి రూ.1950 వరకు యూరియా బ్లాక్ మార్కెట్‌లలో అమ్మబడుతుంది. ఎక్కువగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బ్లాక్ మార్కెటింగ్ సమస్య స్పష్టంగా కనపడుతోంది.

## - ఇతర రంగాలకు అక్రమ తరలింపు

యూరియా ప్రధానంగా వ్యవసాయ రంగం కోసం కేటాయించబడుతుంది. కానీ వ్యవసాయేతర రంగాలకు ఇది మళ్లించబడుతోంది. ఇది సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తోంది అని చెప్పవచ్చు. ఉదాహరణకు...

పాలకల్తీ : తెలంగాణలోని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూరం, ప్రకాశం వంటి జిల్లాల్లో యూరియాను నీటిలో కలిపి కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. ఇది ఆరోగ్యానికి అతి తీవ్రమైన హానీని కలిగిస్తుంది. యూరియా సేస్ట్రిప్స్ తో పాలను పరీక్షించవచ్చు.

డీజిల్‌లో ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్: డీజిల్ వాహనాల్లో ఉద్గార నియంత్రణ ఓసం రేసిన్స్, అడెసివ్స్, లామినేషన్, ప్లైవుడ్ తయారీలో వాడుతారు.

పేలుడు పదార్థాలు : యూరియా అనేది నైట్రేట్ తయారీ కోసం అక్రమంగా ఉపయోగించబడుతుంది. ఇతర రంగాలకు మళ్లింపు అనేది అనాదిగా వస్తున్నదే.

## - తెలంగాణలో పంపిణీ సమస్య

ఆధార్ ఆధారిత రేషనింగ్ వ్యవస్థతో సాంకేతిక సమస్యలు (ఫింగర్ ప్రింగ్ లోపాలు, ఓటీపీ ఆలస్యం) రైతులకు యూరియా పొందడం కష్టతరం చేస్తునర్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన పోర్టుల వద్ద నుంచి చాలా ఆలస్యం వహిస్తున్నాయి.

## - తెలంగాణలో యూరియా వినియోగం...

తెలంగాణలో యూరియా వాడకం వల్లనే ఉత్పత్తి పెరిగింది. ఎకరానికి సగటుగా 172 - 176 కిలో గ్రాములు, సుమారుగా 3.9 నుంచి 4 బస్తాలు, ఒక్కో బస్తా 45 కేజీలు తెలంగాణ వరి, మొక్కజొన్న, పత్తి వీటి ఉత్పత్తికి, ఉత్పాదకత గణనీయంగా పెరిగింది. అది కేవలం నత్రజని ఆధారిత యూరియా వల్లనే. 2025 ఖరీఫ్ వర్షాకాలం పంటలు రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణం బాగా పెరిగింది. వరి సాగు 31.8 లక్షల ఎకరాల నుంచి 55 లక్షల ఎకరాలకు పెరిగింది. సుమారు 73 శాతం పెరుగుదల.

## - తెలంగాణలో ఉత్పత్తి సమస్య...

తెలంగాణకు ప్రధానంగా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ నుంచి యూరియా సరఫరా అవుతుంది. ఆర్ఎఫ్‌సీఎల్‌లో సాంకేతిక లోపాలు, గ్యాస్ లోపాల వల్ల 2025 సంవత్సరంలో 148 రోజులలో 78 రోజులు ఉత్పత్తి ఆగిపోయింది. దీని వల్ల 62 వేల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడింది.

## - దిగుమతుల సమస్య తెలంగాణలో...

మన భారతదేశం యూరియా అవసరాల కోసం 16-32 శాతం ఇతర దేశాలపై ఆధారపడుతుంది. రష్యా, చైనా, ఒమన్, ఖతార్ నుంచి రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్ ఇజ్రాయేల్ సంఘర్షణ, లెడ్‌సీలోహితిల తిరుగుబాటు దారుల దాడుల వల్ల దిగుమతులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. చైనా ఇటీవల సడలింపులు ఇచ్చినప్పటికీ దిగుమతులు ఇంకా సాధారణ స్థాయికి చేరుకోలేదు. మొక్కజొన్న సాగు 15 శాతం వృద్ధి చెందింది. ఇలా పెరిగిన విస్తీర్ణం వల్ల యూరియా వాడకం గణనీయంగా పెరిగింది. సగటు భారతదేశ యూరియా వినియోగం 105-125 కిలో గ్రాములు (ఎకరానికి) 2.3 - 2.9 బస్తాలు జాతీయ సగటు కంటే తెలంగాణలో 70 శాతం ఎక్కువ అయితే ఇది గతం నుంచి కొనసాగుతంది. తెలంగాణలో యూరియా ఎక్కువగా డైవర్షన్ అవటం వర్షాకాలంలో రాజకీయ నాయకులు వ్యాపారులు బ్లాక్ చేయడం, ఇవన్నీ రాజకీయ నాయకులకు, అదికారులకు తెలిసినా సమస్యే. అకస్మాత్తుగా ఎదరైన సమస్య కాదు. వ్యవసాయ రంగంలో గిరిజనులను, పేద, చిన్న సన్నకారు రైతులకు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ సంపన్నులకు, వ్యాపారులకు, పెట్టుబడిదారులకు రాజకీయ నాయకులకు ఉపయోగపడే ప్రభుత్వ విధానాల ఫలితమే యూరియా సంక్షోభం. సమాజంలో అసమర్ధత, అవినీతి ఎక్కువైపోయింది.

# గిరిజన విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుదాము

## - వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ ఆశాలత

**చర్ల, సెప్టెంబర్ 14 ( ప్రభాతవార్త ) :**



చదువులకు దూరమవుతున్న గిరిజన విద్యార్థులకు విద్య నందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులను నింపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. చర్లకు చెందిన పద్యకవి పెద్దాడ వెంకటేశ్వరరావు పార్వతి, ప్రమీల దంపతుల కుమార్తె తణుకు వాస్తవ్యులు ముప్పిరిశెట్టి వరలక్ష్మి శేషారావు దంపతుల కుమారుడు హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా విదులు నిర్వహిస్తున్న ముప్పిరిశెట్టి జ్ఞానేశ్వర్ చర్లలోని కొమరం భీం విద్యార్ది నిలయం విద్యార్థులకు అవసరమైన వంట సామాగ్రితో పాటు విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడారు. గిరిజనుల వికాసం కొరకు వనవాసీ సంస్థ ఏర్పడిందని, సంస్థ ద్వారా గిరిజనులకు విద్య, వైద్య సౌకర్యాలను అందచేస్తున్న విషయాలను గుర్తుచేసారు. కొమరం భీం విద్యార్థుల ప్రతిభా పాటవాలకు మంత్ర ముగ్ధులై అనేకమంది దాతలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత శ్రద్దతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, కొమరం భీం విద్యార్ది నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, కమిటి సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# దేవీ నవరాత్రుల మంటప నిర్మాణానికి కర్రపూజ

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** జై దుర్గమ్మ కి జై.. జై



దుర్గమ్మ... అంటూ నినాదాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు మండప కర్రపూజ చేసి కొబ్బరికాయ లు కొట్టి హారతులు ఇచ్చినారు. గాజుల రాజం బస్తీ లోని తేజ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల కర్ర పూజ జరిగింది, ప్రత్యేక అతిధి మాజీ కౌన్సిలర్, సిపిఐ 3 టౌన్ ఏరియా కార్యదర్శి యూసుఫ్, సిపిఐ 24 వార్డ్ శాఖ కార్యదర్శి గడ్డం. ప్రభాకర్, గడ్డం. సతీష్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం 8 గంటలకు ముహూర్థం లో నిష్టగా కర్ర పూజ చేసినారు. ఈ పూజ కార్యక్రమం లో తేజ, లలిత్, నరేష్, వంశీ క్రిష్ణ, నాగార్జున, నవీన్ కుమార్, రాజేష్, రమేష్, భాను చందర్, చందు, పవన్ ఆదిత్య, సందీప్, చింటు, విక్రమ్, హరీష్, గడ్డం. వీర స్వామి, రాజరామ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు కొన్నేరు సత్యనారాయణ

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** కొత్తగూడెం క్రీడలు



యువకులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొన్నేరు సత్యనారాయణ(చిన్ని) అన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీఉద్దిన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బెంచ్ ప్రెస్ ఎంకరేజ్ మెంట్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భాగం చిన్ని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్కు బంగారు బాటలు వేసుకోవాలని, ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామె దాని పలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి పలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్షయం పెట్టుకొని ఆలక్షయం కోసం 365 రోజుకు నిరంతరం సాధన చేయాలని సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు. ఈకార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగెందర్ రెడ్డి, యామిని మల్టీస్పాలిటీ డాక్టర్లు యామిని కుమారి, నరసింహ సంజీవ్ కుమార్, ఉమ్మళ్ళ మల్లేష్ యాదవ్, కావేటి రమేష్, హైమదు, మలోత్ రాజా, తదితరులు పాల్గొన్నారు.



# సీఆర్పీల క్రమబద్ధీకరణకు మోక్షం ఎప్పుడు..?

**- టీసీఆర్పీఏ రాష్ట్ర కార్యదర్శి సేవ్యా**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

విద్యాబుద్ధులతో సమాజ అభివృద్ధి సాధ్యం అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రతి సంవత్సరం వందల కోట్లు వెచ్చిస్తున్నాయి. పాఠశాల విద్యాశాఖలో పనిచేసే ఉపాధ్యాయులకు కార్యాలయ సిబ్బందికి భారీగా వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తుంది. వారితో పాటే అక్కడ విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లపై కనికరం చూపడం లేదు. వారు ఆవేదన చెందుతూ ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2011 లో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడే విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్షా పథకం కింద 2027 మంది సిఆర్పిలుగా నియామకం కాబడ్డారు. తెలంగాణ రాష్ట్రం లో తమకు మంచి రోజులొస్తాయని భావించిన. లాభం లేదని, గత ముఖ్య మంత్రి కెసిఆర్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసారని సీఆర్పీలు గగ్గోలు పెడుతున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 సెప్టెంబర్13న హన్మకొండలో జరిగిన సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉ ద్యోగుల సమ్మెకు మద్దత్తు తెలుపుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు కెసిఆర్ ను గద్దె దించడానికి ప్రతి రోజూగంట అదనంగా



గతంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులు సమ్మె చేస్తున్న ఫైల్ ఫోటో

పనిచేయాలని, మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో మీ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, భవిష్యనిధి, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులువంటి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తలుచుకుంటే సంఘాలతో మీటింగ్ పెట్టి పరిష్కరించేగలిగే సమస్యలను చాయ్ తాగే లోపు జీవో ఇచ్చి పరిష్క రించి పంపవచ్చు అన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికీ సుమారు రెండు సంవత్స రాలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదని వాపోతున్నారు. మాట ఇచ్చి నేటికి రెండేళ్ళ పూర్తి. తాము శ్రమ దోపిడీకి గురవుతున్నామని చాలీచాలని వేతనాలతో బతుకు బండిలాగాల్సి ఉన్న పరి స్థితి తలెత్తుతుందన్నారు. తమకు ఎటువంటి ఉద్యోగ భద్రత కల్పించకపోగా సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తమ జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయ ని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు...

**- సీఆర్పీల నియామకం:**



పేపర్ ప్రకటన ద్వారా బీఈడీ టెట్ స్కాలిపై రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ కమ్ మెరిట్, ఇంటర్వ్యూ డీఎస్సీ డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా నియామించడం జరిగింది. విద్య శాఖకు ఏ రిపోర్ట్ కావలన క్రింది స్థాయి నుండి దిశి ద్వారా మాత్రమే మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి కి రిపోర్ట్ వెళుతుంది. టీసీఆర్పీఏ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సేవ్యా అన్నారు ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్ చేస్తామని హామీలిచ్చింది. కాని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకం పేరిట సీఆర్పీలను క్రమబద్ధీకరణచే యకుండా కాలం వెళ్లదీస్తున్నారు. సీఆర్పీలను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరుతున్నాం. భవిష్యనిధి నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలి. చనిపోయిన సీఆర్పీలకు ఎక్స్ గ్రేషియా, ఫినరల్ ఛార్జీలు చెల్లించాలి... వారు డిమాండ్ చేశారు.

# రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి...

**- ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**

**- యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం**



**చుంచుపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, ఓటు చోరీతో ఎన్నికల్లో గెలిచి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ తీరును ఎండగట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఉపాధ్యక్షులు గద్దం రాజశేఖర్ అన్నారు. విద్యానగర్‌లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్‌లో కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, ఓటు చోరీతో ఎన్నికల్లో గెలిచి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ తీరును అందరికి అర్థం అయ్యేలా చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న జిల్లా బాడి ఎగ్జిక్యూటివ్ సమావేశం గురించి చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజషన్ అడ్మిన్ అండ్ మీడియా సెల్ ఇంచార్జ్ మోనిష్ గౌడ్, జిల్లా ఆర్గనైజషన్ అడ్మిన్ అండ్ లీగల్ సెల్ ఇంచార్జ్ రామ్మూర్తి, (రాము) జనరల్ సెక్రటరీ ప్రణయ్, సెక్రటరీ అశోక్, కొత్తగూడెం అసెంబ్లీ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, సంపత్, మండల ప్రెసిడెంట్లు శ్రీకాంత్, శివకుమార్, టౌన్ కొత్తగూడెం ప్రెసిడెంట్ జయసూర్య, వైస్ ప్రెసిడెంట్స్ ఉర్సు శివకుమార్, ఉస్మాన్ అలీ, జనరల్ సెక్రటరీ నర్సింగ్ పాసి, పాల్వంచ టౌన్ వైస్ ప్రెసిడెంట్ భరత్, రూరల్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, సందీప్, కోటేష్, పృథ్వి, గాయత్రీ, జీనత్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మతల్లి ఆలయంలో కర్రపూజ

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

ఈ నెల 22 తేదీ నుండి ప్రారంభంకానున్న దసరా నవరాత్రి మహోత్సవాల సన్నాహక కార్యక్రమంలో భాగంగా పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయం ఆవరణలో ఆదివారం జరిగిన కర్రపూజా కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. దేవాలయం పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మైసమ్మతల్లి మహిమలు గల తల్లి అనీ, ఆమెను భక్తితో కొలిస్తే, సకల సౌఖ్యాలు లభిస్తాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో నిర్వాహకులు వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, వెలిగంటి సుబ్రహ్మణ్యం, ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, చిన్న పండు, ఆటో శ్రీను, బత్తుల నాగరాజు, కిలారి సుజాత, రాఘవమ్మ, సీతమ్మ, గడదాసు శిరీష్, జ్యోతి, కళావతి, మాచవరపు లక్ష్మీ, కట్టా సునీత, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో బంజారా జేఏసీ నాయకుల భారీ ప్రదర్శన

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో పొందుపరిచిన లంబాడాలను ఎస్టీ జాబితా నుండి కుట్రపూరితంగా తొలగించేందుకు కొన్ని రాజకీయ శక్తులు పన్నాగం పన్నాయని లంబాడి హక్కుల పోరాట సమితి, బంజారా నేతలు ఆరోపించారు. కోయ, లంబాడా జాతుల మధ్య వైరం పెంచేందుకు కోయ వర్గానికి చెందిన కొందరు నేతలు కావాలనే దుష్ప్రచారానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఇరు జాతుల మధ్య ఎప్పటినుండో స్నేహపూర్వక వాతావరణం ఉన్నప్పటికీ.. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఓ ప్రజా ప్రతినిధి సుప్రీంకోర్టులో కేసు వేయడం వెనుక రాజకీయ కుట్రకోణం దాగుందన్నారు. నిరసిస్తూ, ఆదివారం పాల్వంచలో



భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసారు. అనంతరం నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఉపాధ్యాయ నేత రమేష్ రాథోడ్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు కుశ నాయక్, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున లంబాడాలు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

1990-91 బ్యాచ్ పదో తరగతి శ్రీరామచంద్ర బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు లక్ష్మీదేవిపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. తల్లిదండ్రులు నడక నేర్పిస్తే ఉపాధ్యాయులు జీవితానికి ఉపయోగపడే నడవడికను నేర్పించాలని కొనియాడారు. 35 సంవత్సరాల తర్వాత శ్రీరామచంద్ర ఉన్నత పాఠశాల 10వ తరగతి చెందిన విద్యార్థులు అంతా ఒక వేదికను పంచుకోవడంతో ఆనంద ఉత్సవాలు మిన్నంటాయి. ఒకరినొకరు పలకరించుకుంటూ పాఠశాలలోని మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.. సంభక్త భోజనాలు చేసి ఒకరినొక రా లింగన్న చేసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నారు. పాఠశాల స్నేహం నిస్వార్థపూరితమైనదని ఎటువంటి తారతమ్యం బిదాలు లేకుండా అందరిని తక్కువగా చేర్చుకొండి ఒకే ఒక్క స్నేహం అని గుర్తు చేశారు.

# కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు సమాజసేవ చేయాలి

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14:**

కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు సమాజసేవ చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచకు చెందిన షేక్ జానీమియా, షేక్ ఖాసీం, షేక్ ఖాదర్ బాబా (అలీ), షేక్ యాకుబ్, షేక్ రహీమ్, మహ్మద్ యూసుబ్ (బాబా)లు ఆరుగురు హాజ్ (ఉమ్రా)యాత్రకు వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి పాత పాల్వంచలోని మజీద్ఎమొహమ్మదియా మజీద్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్వాల పాల్గొన్నారు. యాత్రకు వెళ్ళే ముస్లింలను కొత్వాల శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నీ మతాల సారాంశం ఒక్కటే అనీ, అదే పరోపకారం అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఇమామ్, షేక్ ఖాజామియా, ఖాదర్ బాబా, ఖుర్షిద్ భాయ్, వాటర్ ప్లాంట్ గౌస్, రెహ్మాన్, మొహినుద్దీన్, ఖాజా, కరీం, నజీర్, డాక్టర్ మస్తాన్, లీదీ గౌసుద్దీన్, యాకుబ్ అలీ, అబ్దుల్ కలాం, రహీమ్, ఖయ్యుమ్, ఘంశావళి, యూసుఫ్ అలీ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, మిత్రులు రామశేషంరాజు (పెద్దరాజు), ఆకుల నర్సింహారావు, నికోలస్, ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వైభవంగా ప్రారంభమైన బొడ్డెమ్మ పండుగ

**ఒక్కేసి పూవ్వేసి చందమామ ఒక్కజాములాయె చందమామ**

**పిల్లలు, పెద్దలు ఆడంభరంగా బొడ్డెమ్మ మూడవరోజు,,,**

**తాడ్వాయి మండల కేంద్రం, మేడారం,,కాటాపురం ఏరియలో**

**మేడారం ప్రభాతవార్త 14)** ఆడపడుచుల పండుగ రానేవచ్చింది, తెలంగాణా రాష్టంలో అత్యంత వైభవంగా జరిగే ఈపండుగ మొదటగా బొడ్డెమ్మను ఆడుతారు. తొమ్మిదిరోజుల పాటు ఆడిన తర్వాత ఎంగిలిపూల బతుకమ్మ (అమావాస్య)వస్తుంది. ఎజెన్సీలో బొడ్డెమ్మ పండుగ ప్రారంగమైంది. తాడ్వాయి మండలంలో ఈపండుగను కనులవిందుగా ఆడుతారు. ప్రారంభమై మూడవరోజుకావస్తుంది. పీల్లలు, పెద్దలు రకరకల పూలను తెచ్చి బొడ్డెమ్మను పెర్చుతారు. మద్యలో పసుపు తొ గౌరమ్మను పెట్టి కుంకుమ, ముగ్గుతొ అలంకరిస్తారు గౌరమ్మ చుట్టు కిందివరకు రకరకాల పూలను పేర్చి సాయంత్రం 6 నుంచి ఏడు ఇంటిదాక ఆడుతారు. చప్పట్లు కొడుతు, పాటలుపాడుతు బొడ్డెమ్మ చుట్టుతిరుగుతు ఉల్లాసంగా, ఉత్సా హం గా అడిసంబరాలు చేస్తున్నారు ఏజెన్సీగ్రామాల్లో ఈపండుగ కనులపండుగ్గ చేస్తారు. కాటాపురం ఏరియా లొ, తాడ్వాయి మండలం ఇందిరానగరం, ఎస్టీకాలనీ, కామారం, నర్సింగాపురం, గంగారం, మేడారం, వెంగ్లాపురం,



నార్లాపురం లింగాల గ్రామాలలో బొడ్డెమ్మ పండుగ ఆడుతున్నారు. మూడురోజుల దాక ఆడినాక అప్పటికి బొడ్డెమ్మను నీల్లలొ వేయకుండా గద్దెవద్దనె వదిలేసి ఇండ్లకు చేరుతున్నారు. నాలుగోవరోజునుంచి ఊరికి సమీపంలొని కుంటల్లొ. వాగులో వదిలేసి వస్తారు. ఈవిదంగా ఎనిమిది రోజులు ఆడిన తర్వాత తొమ్మిదవరోజు నీల్లలొ వదిలేసి పోయిరావమ్మా పోయిరా అంటు మొక్కులు సమర్పించుకుంటారు..విద్యుత్ వెలుగులొ కనులవిందుగా ఆడుతున్నారు. కోలాహలంగా కోలాటం వేస్తు సంబరాలు చేస్తున్నారు. ఇంటిల్లి పాది ఇంటిపనులతొ అలసి ఉన్న ఆడపడుచులు పిల్లలు రాత్రి రెండుగంటల దాక బొడ్డెమ్మ ఆట,పాటలతొ ఆలసట తీరిపోతుంది.

# రోడ్ల నిర్మాణం,పార్కింగ్ స్థలాలపై నజర్,,!!

**మంత్రికి వినతిపత్రం సమర్పించిన నార్లాపురం గ్రామస్తులు**



**మేడారం ప్రభాతవార్త 15)** మహ జాతర సమీపిస్తున్నందున పనులపై నజర్ వేయండని మంత్రిసీతక్క సూచించారు. మేడారంలొ సుడిగాలిపర్యటన చేశారు.మొదటగా పస్రానుంచి వెంగళాపురం సందర్సించారు ఇక్కడిరోడ్డును పరశీలించారు. వాహనాలరద్దీతొ రోడ్డుగుంతలు పడింది. అంతేకాకుండా ప్రవేటువాహన దారులు, భక్తులవాహనాలు ఈరహదారి మీదుగా నార్లాపురం చింతలవద్ద పార్కింగు చేస్తారు. పడిగాపురం, ఎలుబాక రోడ్లను సైతం పరశీలించారు. ఈగ్రామాల ద్వారభక్తులు జంపన్నవాగుకు చేరుకుంటారు. కాబట్టి రోడ్ల అభివృదద్ధి, పార్కింగు స్థలాలపరశీలన పై మాట్లాడారు. ..మంత్రికి నార్లాపురం గ్రామస్తు లవినతిపత్రం,,,!!!!!!!!!!!స్తానికంగా నెలకొన్న సమస్య లపై నార్లాపురం గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. మంత్రి సీతక్క వచ్చిన విషయం తెల్సుకుని అక్కడికి చేరుకుని వినతిపత్రం సమర్పించారు పరశీలించిన మంత్రిసానుకూలంగా స్పందించారు. అధికారులతొ చెప్పిసమస్య పరిస్తానని తెలిపారు. రైతులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సీతక్కవెంగ్లాపురం, గొనెపెల్లి, పడిగాపురం గ్రామాల రోడ్లపై దృష్టిపెట్టి మాట్లాడటంపై హర్షం వెలిబుచ్చారు. ..పార్కింగ్ స్థలాలపరశీలన,,!!!!!!!!!!!పార్కింగ్ స్థలాలు సైతం పకడ్బందిగా ఉండాలని సూచ్చారు పార్కింగ్ స్తలాలపనులపై జిల్లా ఎస్పితొ మాట్లాడారు. ములుగు డి ఎస్పి రవీందర్ ,పస్రా సి ఐ దయాకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అద్యక్షుడు పైడాకులు ఆశోక్ మార్కెట్ కమిటిచైర్ పర్సన్ రేగకళ్యాణి, ,గ్రాంథాలయ చైర్మెన్ ,రవిచంద్ర, మేడారం ట్రస్టుచైర్మెన్ లచ్చుపటేల్ తాడ్వాయి మాజిసర్పంచు ఇర్పసునీల్ దొర, తదితరులు

# మంగపేటలో అంబేద్కర్ కమిటీలు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.

*మంగపేట సెప్టెంబర్14, ప్రభాతవార్త.*

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ, అధ్యక్షులు ఎర్పుల శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సెట్రిక్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థపకులు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పల్నికొండ యాదగిరి, సీనియర్ నాయకుల సూచనల మేరకు తెలంగాణ అంబెద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, ఏటూరునాగారం సబ్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండలం అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండలం లోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, అంబేద్కర్ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశంతో, తెలంగాణ అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన తో గ్రామాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు.కమలాపురం అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు.. దాసరి బుజ్జి ప్రధాన కార్యదర్శి..గాజర్ల అశోక్ ఉపాధ్యక్షులను, గోలి శేఖర్ కార్యదర్శి , గౌరవ సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మంగపేట అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ.అధ్యక్షులు, కోలుకుల సతీష్ప్రధాన కార్యదర్శి దాసరి శంకర్ కోశాధికారి బనాల నవీన్ ప్రచార కార్యదర్శి ఎల్ పి నవీన్, ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు, గౌరవ సలహా ద్దరులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.తిమ్మంపేట అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ. అధ్యక్షులు. దుర్గం శివ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి. బోడ శివయ్య కోశాధికారి. కొండగొర్ల



శ్రీను, ప్రచార కార్యదర్శి గా బోడ సురేష్, క్రీడా కార్యదర్శి గా జాడి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గౌరవ సలహా ధర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.చేరుపల్లి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ.అధ్యక్షులు బేత శ్రీను,ప్రధాన కార్యదర్శి.. యెంపెల్లి సతీష్ కోశాధికారి గంపల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి గా సాధనపెల్లి పోతురాజు మరియు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గౌరవ సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. బోర్ నర్సాపూర్ అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ. అధ్యక్షులు లంజపెల్లి నర్సప్రధాన కార్యదర్శి మూగల చంటి కోశాధికారి కాపుల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి గద్దల మురళి ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, గౌరవ సలహా దారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేసారు. నీలాద్రిపేట గ్రామ నూతన కమిటీ అధ్యక్షులు జాడి రవి ప్రధాన కార్యదర్శి జనగాం చుక్కయ్య ఉపాధ్యక్షలు, కార్యదర్శులు, గౌరవ సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్య క్రమంలో ఎదురుగట్ల రామస్వామి, జాడి సాంబాశివారావు, బసరికాని నాగార్జున, గాజర్ల రాజు, దాసరి ఎల్లయ్య, జనగాం బాను, మెడిపెల్లి శశి,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**పసర ఎస్సై అచ్చ కమలాకర్.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని, సేవించిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసు కుంటామని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు.ఎస్సై మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రధాన రహదారుల మీద బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ, సేవించిన మద్యం సీసాలను వాటిని రోడ్లపై



పగలగొడుతూ వికృత చేష్టలు చేయకూడదని, రహదారిపై వెళ్తున్న వారిని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేయరాదని అన్నారు. ప్రతిరోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో పలు రహదారుల మీద పోలీస్ పెట్రోలింగ్ నడుస్తుందని పెట్రోలింగ్ సమయంలో తాగి పట్టుబడిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ కనబడిన తగు చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు.



# ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త ఏటూరునాగారం, సెప్టెంబర్ 14 ;**

మండల కేంద్రంలోని దివ్య పోటో స్టూడియో నందు మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు చిదరాల వాసుదేవ్ అధ్యక్షతన ఆదివారంనిర్వహించిన సమావేశంనకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు గడ దాసు సునీల్ కుమార్ హాజరై తెలంగాణఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరా బాదులో ఈ నెల 19, 20, 21 తేదీలలో తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో నుఏటూరునాగారం డివిజన్లోగఏటూరునాగారం,మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం,వాజేడు, నూగురు వెంకటాపురం మండలాలలోని ఫోటో, విడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు .ఫోటో ఎక్స్ పో ప్రోగ్రాంను సందర్శించి నూతనంగా మార్కెట్లోకి వస్తున్న కొత్త టెక్నాలజీలో మెలకువలతో పాటు వ్యాపార అభివృద్ధిలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లోటపెటల సర్వేశ్వరరావు, బోడ సారయ్య, బండి రమేష్, చిదురాల సాయి కృష్ణ, మడిగల సురేష్,కర్రీ.రవి, గుండ్లపెల్లి కార్తిక్, కోడం వివేక్, భూక్య రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సేవలు..

**ప్రభాత వార్త వాజేడు**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు. గత మూడు నెలలుగా బస్సు సౌకర్యం లేక అనేక అగచాట్లు పడుతూ ఇంటర్ విద్యకు దూరం అవుతున్నారు, ఈ నేపథ్యంలో నిరుపేద గిరిజన విద్యార్థులు బస్సు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందుల గురించి కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు, చివరికి విషయాన్ని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ దివాకర టి యస్ కు తగు సూచనలు అందించారు, దరిమిల ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ డిపో 1 డిఎం అర్పిత స్పందించి వాజేడు మండల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఈ బస్సు సోమవారం నుండి పొద్దున 9గంటలకు పేరూరులో బయలుదేరే వాజేడు మీదుగా ఏటూర్ నాగారం వెళుతుంది, తిరిగి సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాజేడు నుండి పేరూరుకి ఈ బస్సు సౌకర్యం ఉంటుంది, మండలంలోని చంద్రుపట్ల, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట, కోరకల్లు, చెరుకూరు, గొల్లగూడెం, గుమ్మడి దొడ్డి, గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మీలాద్ కమిటీ అద్వర్యంలో ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి ర్యాలీ

**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 14:**

మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఆదివారం జామా మస్జిద్ ఈద్ మిలాదున్నబి మహ మ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామసీదులో నమాజ్ చదివి, యావత్ మానవాళి , కొరకు ప్రార్థ నలు చేశారు. అనంతరం జామ మస్జిద్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జామియా మసీదు హాఫ్ రెహమాన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలనీ, సమాజంలో ఎదుటి మనిషికి సహాయ పడటం, ఒకరి ఆకలి తీర్చడం ,ప్రేమ పంచడం, మంచి మార్గంలో నడ వడం మొహమ్మద్ ప్రవక్త సూచించిన సన్మార్గం అని ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీలాద్ కమిటీ సభ్యులు అజ్మాత్ పాషా, ఫయాజ్ పాషా, అజాహార్ పాషా, రిజ్వాన్ పాషా, మిన్హాజ పాషా, గౌస్ గాయాజ్ చంద్ హకీం నజీర్ అయూబ్ అరిఫ్ ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# బే "కారు"కు బై... హస్తానికి జై...



- గేరు మార్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- పినపాక మండలంలో ఖాళీ అవుతున్న కారు
- దుగినేపల్లి 70, చేగర్శలలో 110 కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం..
- ఎమ్మెల్యే పాయం చేయందుకున్న సుమారు 800 మంది ఓటర్లు
- హస్తం దెబ్బకు బాబు కంచుకోటకి బీటలు..
- బాబు పెత్తనానికి చరమగీతం పాడినట్టేనా..
- జడ్పిటిసి టికెట్ కోసం నాడు కరెన్సీ రాజకీయం చేసిన షాడో..
- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలన్న..
- ఎమ్మెల్యే పాయం



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

బే"కారు"కు బై చెబుతూ... హస్తానికి జైకొట్టి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో దుగినేపల్లి,చేగర్శల గ్రామాలలో గడచిన మూడు రోజులలో సుమారు 180 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి.ఈ ఘటనతో పినపాక మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడింది. ఎమ్మెల్యే పాయం హస్తం దెబ్బకి బాబు కంచుకోట బీటలు వారింది.

### - ఎమ్మెల్యే పాయం చేయందుకున్న సుమారు 800 మంది ఓటర్లు

దుగినేపల్లి 70,చేగర్శలలో 110 కుటుంబాలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం తీసుకోవడంతో సుమారు 800 మంది ఓటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.గురువారం, శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో పెద్దఎత్తున పార్టీలోకి వచ్చిన నాయకులకు,కార్యకర్తలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల నుంచి త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు.

### - జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

### - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి పేదల సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని,తనను నమ్మి పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పార్టీలోకి వస్తున్న నాయకులు,ఇప్పటికి పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయం కోసం పనిచేయాలని సూచించారు.

### - బాబు పెత్తనానికి చరమగీతం పాడినట్టేనా..

ఒకప్పటి ఉమ్మడి దుగినేపల్లి గ్రామపంచాయతీలో కొద్దిరోజుల క్రితం వరకు బాబు చెప్పిందే చెల్లుబాటు.దుగినేపల్లి,టి. కొత్తగూడెం, చేగర్శల గ్రామపంచాయతీలుగా రూపాంతరం చెందిన తర్వాత కూడా బాబు ఉమ్మడి పంచాయతీలపై తన పట్టు సడలకుండా చేసిన చిల్లర రాజకీయం పెద్దదే.సొసైటీల ఇసుక క్వారీలను చేజిక్కించుకొని చేసిన ఆర్థిక అరాచకం అంతా ఇంతా కాదు.గిరిజనులలో చిచ్చుపెట్టి సొసైటీ ఇసుక క్వారీ మాటున కోట్ల రూపాయలు వెనకేశాడని బాబుతో అంటకాగిన వారే బహిరంగంగా బాబు బడా మోసాలపై గళమెత్తుతున్నారంటే.. ఆ కరప్షన్ ఎంత దారుణంగా ఉందో వారి మాటల ద్వారానే తెలుస్తోంది.నాడు జడ్పిటిసి పీఠంపై కన్నేసి కరెన్సీ రాజకీయం చేసిన ఈ షాడో యువనాయకత్వాన్ని రాజకీయంగా ఎదగకుండా అడ్డుకున్నాడనే ఆరోపణలు సైతం నేటికీ వినపడుతున్నాయి.షాడో బేకారు రాజకీయాలతో ఇమడలేకనే ప్రజల మనిషి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.



### - కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం..

ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్, రైతులకు ఉచిత కరెంటుతో పాటు రెండు లక్షల వరకు రుణమాఫీ గత ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసాను 2000 రూపాయలు పెంచి 12,000 ఇస్తూ,సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు.

### - స్థానిక సంస్థలలో కాంగ్రెస్ సత్తా చాటాలి

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం కట్టపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును పెంచడంలో మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం తో పాటు మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి,గంగిరెడ్డి వెంకటరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పరిమి వెంకటేశ్వర్లు,పేరం వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి,రాజేష్ సాంబయ్య, పొన్నగంటి మల్లయ్య,సమ్మయ్య,యువజన నాయకులు కొరస ఆనంద్ తోలం అర్జున్,బుచ్చిబాబు,పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు విశేష కృషి చేస్తున్నారు.

# మా బండ్లకు ఇన్సూరెన్స్‌లు ఉన్నాయ్



- తగిలితే ఇద్దరు, ముగ్గురు పోతారు
- గ్రామస్తులను బెదిరిస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్
- నిరసన వ్యక్తం చేసినా.. వాహనాలు ఆపినా.. కేసులు పెడతాం
- మణుగూరు పోలీసుల అత్యుత్సాహం

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్14 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఓ ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్ తన వాహనాల వేగం తగ్గించాలని గ్రామప్రజలు కోరితే.. మా బండ్లకు ఇన్సూరెన్స్‌లు ఉన్నాయి. బండ్లు తగులుతాయి.. ఇద్దరు, ముగ్గురు పోతారు కూడా.. కేసులు పెట్టుకోండి.. డబ్బులు వస్తాయి.. వేగం తగ్గేదిలేదు ఇసుకరవాణా ఆపేదిలేదు.. మీకు చేతనైంది చేసుకోండంటూ బెదిరిస్తున్న తీరు ఈ ప్రాంతంలో మునుపెన్నడూ ఎరుగని ఇసుక దందాకు కొత్త నిర్వచనం ఇస్తున్నట్లుగా ఉంది. మున్సిపాలటీ పరిధిలోని చినరావిగూడెం, కోడిముత్తయ్యగుంపులకు చెందిన రెండు సొసైటీలకు గోదావరి నది నుంచి ఇసుక రవాణా చేసేందుకు అనుమతులు వచ్చాయి. ఇసుక రవాణా మొత్తం కమలాపురం, కట్టుమల్లారం, ఉడతనేనిగుంపు మీదుగా మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ రహదారి మొత్తం గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతానికి అనుసంధానం చేస్తూ ప్రజా రవాణా వ్యవస్థ కోసం మాత్రమే ఏర్పాటుచేసిన చిన్న రోడ్డు. లారీల వంటి భారీవాహనాలు ఈ మార్గం గుండా వెళ్లాలంటే కనీసం రెండవ వాహనంగా ద్విచక్రవాహనాలు కూడా పక్కకు వెళ్లలేని పరిస్థితి. ఇంతటి ఇరుకు మార్గంలో రోజువారీగా వందలాది లారీలతో ఇసుక రవాణా చేయడం కోసం రైజింగ్ కాంట్రాక్టర్లు ఈ మార్గాన్నే వాడుకోవడం పట్ల ఇదే రోడ్డుపై ఆధారపడి అన్ని అవసరాలు తీర్చుకుంటున్న కమలాపురం, కట్టుమల్లారం వంటి చిరు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చినరావిగూడెం మొదలు మణుగూరు ప్రధాన రహదారి వరకు ఉన్న చిన్నాచితకా గ్రామాలన్నింటి నుంచి ప్రైవేటు విద్య కోసం, ఉన్నత విద్య కోసం అనేక మంది విద్యార్థులు ఆర్టీసీ, ప్రైవేటు స్కూలు బస్సుల ద్వారా వారి విద్యాసంస్థలకు చేరుకుంటూ ఉంటారు. ఇటీవల కాలంలో పెరిగిన లారీల రద్దీ కారణంగా గ్రామంలోకి స్కూలు బస్సులు రాకపోగా.. గ్రామీణ ప్రాంత అవసరాలు తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఆర్టీసీ వ్యవస్థ కూడా తన సర్వీసులను రద్దుచేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఇంతకంటే దారుణమైన మరో పరిస్థితి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిన 108 వాహనం ఈ మార్గానికి రావడమనేది అసాధ్యమైపోయింది. ఇంతటి దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు తమ సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇసుక లారీలను రాకుండా అడ్డుకునేందుకు నిరసన వ్యక్తం చేస్తుండగా.. ఇసుక కాంట్రాక్టర్లకు దన్నుగా నిలిచిన పోలీసు అధికారులు చర్చలకు రండి మాట్లాడుదాం.. మీసమస్యలు పరిష్కరిస్తామంటూ గౌరవంగా పోలీస్‌స్టేషన్‌కు పిలిచి అత్యంత హేయమైన భాషలో దుర్భాషలాడారని, లారీలను అడ్డుకుంటే ఒకొక్కన్ని లోపటేసి కుమ్ముతామని బెదిరించారని కమలాపురం గ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు ఆపడం చట్టవిరుద్ధమని చెబుతున్న పోలీసువారు తమ పిల్లల భవిష్యత్తును ఇసుక కాంట్రాక్టర్ల కోసం ఫణంగా పెట్టాలన్న రీతిలో తమను బెదిరిస్తున్న తీరు అత్యంత దారుణమంటున్నారు. విద్య, వైద్యం, రవాణా వంటి కనీస మౌళికసదుపాయాలకు విఘాతం కలిగిస్తూ వ్యాపార కాంక్షతో రగిలిపోతున్న కాంట్రాక్టర్లకు పోలీస్‌పహారా కాసి రవాణాకు భరోసా ఇస్తామన్నట్లు అడ్డువచ్చినవారిపై కేసులు పెడతామని సాక్షాత్తు పోలీసులే గ్రామస్తులను హెచ్చరించడం బహుషా తెలంగాణ రాష్ట్రంలో ఇంకెక్కడా జరిగి ఉండకపోవచ్చు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇసుక రవానా చేసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించాల్సింది పోయి పైనుంచి ఆదేశాలు వచ్చాయి ఇసుక రవాణాను అడ్డుకుంటే ఊరుకునేది లేదు. మీ గ్రామం మీదుగానే రవాణా జరుగుతుంది. నిరసన తెలిపితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాంట్రాక్టర్‌తో సమానంగా పోలీసుశాఖ తమను బెదిరించడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామని గ్రామస్తులు తెలిపారు.



# టైలర్స్‌కు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించండి

- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి
- విలేకరుల సమావేశంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రొక్లైన్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లేఅవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# విత్తనం నుండి మహా వృక్షంగా వనజీవి జీవితం పుస్తకావిష్కరణ

- వనజీవి రామయ్య జీవితం ఆదర్శనీయం...
- రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడు
- కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**





వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని కాళోజీ అవార్డ్ గ్రహీత , ప్రముఖ కవి సీతారాం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు పద్మశ్రీ అవార్డు తెచ్చిన రామయ్య చరిత్రను పుస్తకంగా మలచి మనకు అందించిన రచయిత నరేష్ జిల్లా అభినందనీయుడని పేర్కొన్నారు. అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నరేష్ జిల్లా రచించిన ఃవిత్తనం నుండి మహా వృక్షం గా వన జీవి జీవితంః పుస్తకావిష్కరణ ఖమ్మం లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో ఆదివారం సాయంత్రం జరిగింది. అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన సభలో సీతారాం మాట్లాడుతూ ఆరేళ్ళు గా రచయిత వన జీవి రామయ్య ను అనుసరించి అనేక విషయాలు తెలుసుకుని రాయడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సభలో సామాజిక సేవకులు కడవెండి వేణుగోపాల్, ప్రముఖ కవులు రచయిత లు ఆట్లూరి వెంకటరమణ, సైదులు ఐనాల, నయిమ్ పాషా, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద ప్రసంగించారు. తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రచయిత నరేష్ జిల్లాను అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామయ్య సతీమణి జానకమ్మ , అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ బాల సాహితీ వేత్త సయ్యద్ షఫీ , ప్రముఖ కవి వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య, కవులు ఎం వి రమణ, కొండ్రు బ్రహ్మం, నాగమోహన్, అమ్ముఉడి బాబు, కళాకారులు మొగిలి, నాగ సాయి తదితరులు పాల్గొన్నారు. పమ్మి రవి, పాగి వెంకన్న, భద్ర, మోదుగు గోవింద్, నల్ల కృష్ణ పాడిన పాటలు సభికులను అలరించాయి

# కార్టూన్ల పోటీలలో పాల్గొనండి

- అంతర్జాతీయ స్థాయిలో కార్టూన్ పోటీలు
- డా.గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు ఆంధ్ర సారస్వత పరిషత్తు

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



అమరావతిలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు 2026 సన్నాహాలలో భాగంగా ఆంధ్ర సారస్వత పరషత్తు ఆధ్వర్యంలో కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం అనే శీర్షికతో కార్టూన్ పోటీలు ( ఏ వయసు వారైనా పాల్గొనవచ్చు) నిర్వహించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 5116/-, ద్వితీయ బహుమతి 3116/- తృతీయ బహుమతి 2116/- మూడు ప్రత్యేక బహుమతులు ఒక్కొకరికి 516/- ప్రశంసా పత్రాలు అందజేయబడతాయని తెలిపారు. ఒక్కొక్కరు రెండు కార్టూన్స్ పంపవచ్చు. కార్టూన్స్ ఎ4 సైజ్‌లో వుండాలని, ఇంతకు ముందు ప్రచురితమైనవి పంపరాదని డా.శ్రీనివాస్ కోరారు. కార్టూన్స్ అక్టోబర్ 10వ తారీఖు లోపున నిర్వాహకులకు అందాలని, విజేతలను అక్టోబర్ 29వ తారీఖున ప్రకటిస్తామని తెలిపారు. విజేతలకు తెలుగు మహాసభల్లో బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. ఎంపిక అయిన కార్టూన్లను 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రత్యేక వేదికపైన ప్రదర్శిస్తామని, కార్టూన్స్ పంపవలసిన ఈమెయిల్, సిఎఆర్టీఒఒఎన్ఐఎస్టిహెచ్ఎఆర్‌వి 2013 జిఎమ్ఎఐఎల్. సిఒఎం వాట్సాప్ నెంబర్ 9866084124 ఈ పోటీలకు సమన్వయకర్తగా ప్రముఖ కార్టూనిస్ట్ బి.హరి వెంకట రమణ వ్యవహరిస్తారని సంస్థ కార్యదర్శి ధవేజీ, పి. రామచంద్రరాజు ముఖ్య సమన్వయ కర్త, వాసిరెడ్డి విద్యా సాగర్, సహ సమన్వయ కర్త తెలుగు మహాసభలు పోటీలు నిర్వహిస్తున్నారని గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# నేడు కలెక్టరేట్ ముట్టడి

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14ః**

రాష్ట్రంలో నెలకొన్న ఎరువుల పరిస్థితిపై ఇటీవల వార్త కవరేజీ కోసం కొణి జర్న వెళ్ళిన టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు పై అక్కడి పోలీసులు నిరంకుశంగా తప్పుడు కేసు నమోదు చేయడం నిరసనగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి జర్నలిస్టులు అందరూ అత్యధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ జర్నలిస్టులఫోరం అనుబంధం టీయూడబ్ల్యూజే జాతీయ సభ్యులు చంద్ర నరసింహారావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయమై అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా స్పందన కరువైంది. ఈ నేపథ్యంలో యూని యన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి జర్నలిస్టులు కదలిరావల్సిందిగా యూనియన్ పిలుపునిస్తోంది. అ నంతరం జిల్లా ఎస్పీకి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. తోటి జర్నలిస్టుగా అతనికి అండగా నిలవడం మన బాధ్యతగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# జియోథర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంపుకు చర్యలు

- ఓపెన్‌కాస్ట్ గనుల్లో చేరిన నీటిని బయటికి పంపాలి
- అన్నిగనుల్లో సరిపడా మోటార్లు ఏర్పాటుచేసుకోవాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు





**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14 :**

మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 20కిలోవాట్స్ సామర్థ్యంగల జియోథర్మల్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు అవసరమైన అవకాశాలు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఓఎన్‌జీసీ అధికారులతో కలిసి పగిడేరు గ్రామంలోని జియోథర్మల్ ప్రాజెక్టును పరిశీలించారు. ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యం పెంపుకు అవకాశాలు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనంతరం పీకేఓసీ-2 గనిని సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. భారీవర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఓపెన్‌కాస్ట్ గనుల్లో చేరే వర్షపునీటిని మోటార్ల ద్వారా బయటికి పంపాలన్నారు. అవసరమైన మోటార్లను ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని అన్ని మోటార్లు కండీషన్‌లో ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. బొగ్గు రవాణాకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్‌జీసీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ సునీల్‌కుమార్, జనరల్ మేనేజర్ ఎస్ఎస్.మాయల్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం(ఆర్అండ్‌డీ) కనకయ్య, జీఎం(ఎక్స్‌ప్లోరేషన్) శ్రీనివాస్, ఏజీఎం పంకజ్, డీజీఎం(ఎక్స్‌ప్లోరేషన్) రాజ్‌కుమార్, డీజీఎం(ఆర్అండ్‌డీ) శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్, వీరభద్రరావు, ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, బీఎస్ రావు, వీరభద్రుడు, సురేష్, శ్రీనివాస్, దయాకర్, బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పర్ణశాలలో శ్రీకృష్ణ అవతారోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

భద్రాచల అనుబంధ ఆలయం అయిన పర్ణశాల నందు సోమవారం శ్రీవైష్ణవ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ అవతారోత్సవం సాయంత్రం ప్రత్యేక లాలలు జోలలు ప్రత్యేక ప్రసాద నివేదన నిర్వహించనున్నారు. మంగళవారం సాయంత్రం సా.గం.4.30లకు ఉట్ల పండుగ, తదనంతరం స్వామివారి తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుంది.

# మరో ఐదేళ్లలో సింగరేణిలో మిగిలేది 3, 4 గనులే

**- మణుగూరు, రామగుండం ఏరియాలు బొగ్గును మర్చిపోవాల్సిందే**

**- చర్చనీయాంశంగా మారిన సీఅండ్ఎండీ వ్యాఖ్యలు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14 :




సింగరేణి కాలరీస్ సంస్థ మనుగడ అనేది అత్యంత భయంకరంగా మారిందని, బొగ్గు ఉత్పత్తి రంగంలో సింగరేణి సంస్థ మరో ఐదేళ్లలో గడ్డు పరిస్థిత ఎదుర్కోనున్నదని సింగరేణి వ్యాప్తంగా కేవలం 3, 4 గనులు మాత్రమే బొగ్గు ఉత్పత్తిచేసే అవకాశముందని, సాక్షాత్తూ సింగరేణి సంస్థ ఛైర్మన్అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంనాయక్ చేసిన వ్యాఖ్యలు సింగరేణి వ్యాప్తంగా పెద్దచర్చకు తెరలేపాయి. సింగరేణి వ్యాప్తంగా మొత్తం 17ఓపెన్కాస్ట్ గనులు, 22 భూగర్భగనులు బొగ్గు ఉత్పత్తి చేస్తుండగా.. సంస్థలో 42వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పరివాహన ప్రాంతంలోని 6జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్న తీరున సాక్షాత్తూ సంస్థ ఛైర్మన్అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్న అంశం ఆయా ప్రాంతాల అభివృద్ధిపై తీవ్ర విఘాతం కలిగించే అవకాశముంది. సింగరేణి సంస్థకు వెన్నుముఖలా ఉంటూ సంస్థ సాధిస్తున్న లాభాల్లో మెజార్టీ వాటా కల్గిఉన్న మణుగూరు ప్రాంతం మరో ఐదేళ్లకు మించి ఉండదని సీఅండ్ఎండీ చేసిన వ్యాఖ్యలు మణుగూరు ప్రాంత భవిష్యత్తుపై చీకట్లు కమ్ముకున్నాయి. భద్రాద్రి థర్మల్ పవర్ వెలుగులు ఉన్నంతకాలం మణుగూరుకు ఎటువంటి డోకాలేదని భావిస్తూ భరోసాగా ఉన్న మణుగూరు ప్రాంత ప్రజలపై సంస్థ పెద్ద బాంబ్ను వేసినట్లయ్యింది. మణుగూరు ఏరియాలో సుమారు 3వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా.. పరోక్షంగా మరో 2వేల మంది కార్మికులు సింగరేణిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. సింగరేణి కార్మికుల ఉద్యోగాలకు పూర్తిస్థాయి భద్రత ఉన్నప్పటికీ ఇతర రంగాలకు సింగరేణి వారిని బదిలీ చేస్తుంది కాబట్టి వారి జీవనప్రమాణాలు స్థానిక వ్యాపారాలపై ఖచ్చితంగా ప్రభావం చూపుతాయి. పరోక్షకార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోబోతుంది. వీరిలో అత్యధికమంది సింగరేణి కోసం ఇప్పటివరకు తమ భూములను త్యాగం చేసి వీధినపడ్డ కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి కుటుంబాలు రేపు పొట్టకూటి కోసం వలసవెళ్లక తప్పని పరిస్థితులు నెలకొనబోతున్నాయి. రామగుండం ప్రాంతంలోనూ ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 పరిస్థితి కూడా ఇదేనని సింగరేణి సీఅండ్ఎండీ స్పష్టం చేయడం గమనార్హం. 18ఏళ్లపాటు మణుగూరు ప్రాంతానికి డోకాలేదని భరోసాఇస్తూ మరో 813ఎకరాల సాగుభూములను మణుగూరుఓసీ విస్తరణ పేరుతో సింగరేణి సంస్థ సేకరిస్తున్న తరుణంలో హఠాత్తుగా సంస్థ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఉన్నతాధికారి సంస్థ మనుగడపై, ఏరియా మనుగడపై చేసిన వ్యాఖ్యలు పెద్దఎత్తున దుమారం లేపుతున్నాయి. ఐదారేళ్లకు మించి మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి అవకాశంలేదని స్పష్టంచేస్తూ 18ఏళ్ల భరోసా ఎలా ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సింగరేణిని నమ్ముకొని ప్రత్యామ్నా ఉపాధి అవకాశాలుంటాయన్న ధైర్యంతో భూములు ఇస్తున్న రైతుల గోడు గురించి ప్రస్తావించకుండా తమ కట్టడాలు వృదాగా మిగిలిపోనున్నాయని సీఅండ్ఎండీ మాట్లాడడం బాదగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## నేడు ప్రజావాణి

అశ్వాపురం, ప్రభాతవార్త సెప్టెంబర్ 14 :



ఆశ్వాపురం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అనగా ఈరోజు ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలందరూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తుల రూపంలో అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోగలరని తహసిల్దార్ ఎ మణిధర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**- అధిక సంఖ్యలో పాల్గొన్న ముస్లింలు**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14 :




అశ్వాపురం మండల కేంద్రం జామా మసీద్ లో ఆదివారం అబ్దుల్లా, అమీనా బి దంపతుల ఏకైక సంతానం మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జామా మసీద్ నుండి అశ్వాపురం ప్రధాన రహదారి మీదుగా గౌతమి నగర్ కాలనీ గేట్ నుండి గొందిగూడెం రోడ్డు వరకు భారీగా మహమ్మద్ ప్రవక్త నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా జామా మసీద్ మత గురువు ప్రవక్త పుట్టిన రోజు, వారి జీవనశైలి, వారి మహిమలు, యావత్ ప్రజానీకానికి వారిచ్చిన సందేశాన్ని వివరిస్తూ... సద్ మార్గంలో నడవాలని, విరివిరిగా దానధర్మాలు చేయాలని, జకాత్, ఫిత్రా, ఐదు పూటల నమాజు చేయాలని, జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్రలో భాగంగా మక్కాను దర్శించాలని, పరమత సహనం పాటించాలని, అందరితో సోదర భావంతో మెలగాలని, శాంతి, అహింస మార్గంలో నడవాలని, వారు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి అమలు చేయాలని, దానివల్ల సమస్త మానవాళి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని సూచించారు. తరువాత మండలంలోని ముస్లిం సోదరులు, మహిళలు, పిల్లలు,పెద్దలు అందరికీ బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోమిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులు, జామా మసీద్ కమిటీ సభ్యులు,మత గురువులు, మత పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి లేదు...

కొత్తగూడెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ లో, భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.

# యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

### ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పంటలకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను చూస్తే మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. తెలంగాణ రాకముందు ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులను లైన్ లో పెట్టి గంటల తరబడి నిరీక్షి ంచారని, ప్రస్తుతం అదే పరిస్థితి ప్రతి చోట కనిపిస్తుందన్నారు. అన్నదాతలు ప్రతిరోజు యూరియా కోసం ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకం, ఆధార్ కార్డు పై ఒక్క యూరియా బస్తానే ఇస్తుండడంతో ఐదుఎకరాలు, పదిఎకరాల భూమి ఉన్న రైతులకు అది ఏ మూలకు సరిపోదని పేర్కొన్నారు. ఎకరాకు సుమారు రూ. 25 నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఎరువు వేసే సమయంలో యూరియా లభించకుండా పంట దిగుబడిలో ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు కూడా ఎరువుల కోసం ఇబ్బంది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతోనే ఈ అవస్థ అని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎకరాకు కనీసం రెండు బస్తాల యూరియాను సరాపరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా దొరకక దిగుబడి రాదనే దిగులుతో రైతులు సతమతమవుతున్నారని, తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేశారు. తక్షణమే రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పక తప్పదని రవీంద్ర కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశాం అని రైతులు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాత రోజులు వస్తాయని, కెసిఆర్ ఎప్పుడో చెప్పారని, కెసిఆర్ అన్న మాటనే నిజమైందని ఈ మాటను రైతులు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో 13,814 కేసుల పరిష్కారం ..

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ।శిది కేసులు 699,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు లీజు ట్మ్రి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 5319,ఈ పెట్టి కేసులు 7796, సైబర్ క్రైమ్ 135 కేసులలో 54,08,392 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగింది జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజ మార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షి దారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 13,814 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి ..

### చెడు అలవాట్లకు బానిసలు కావద్దు..

### నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ..

### ఘనంగా ఎస్ఆర్ విద్యాసంస్థల ఫేర్వెల్ డే

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 14 :** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని నల్లగొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డి సూచించారు. నల్లగొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన ఫేర్వెల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతో పోరాటం చేస్తేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇంటర్మీడియట్ దశ జీవితాలను మార్చివేస్తుందని ఆలోచనను గమనించి విద్యార్థులు కష్టపడాలని అన్నారు. ఈ దశలో వేసే అడిగే రేపు భవిష్యత్తుకు పునాది అవుతుందని సమాజానికి మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ విభాగాలలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల జోనల్ ఇంచార్జ దోనాల శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ రూప, డీన్ కిషోర్ బాబు, ఏవో సరిత రెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అతిసారంపై అప్రమత్తత తప్పనిసరి

**- గూగులోత్ శేఖర్ నాయక్, ఎండి, జనరల్ ఫిజీషియన్**



**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

అతిసార (డయేరియా) వ్యాధి సాధారణమైంది కాదని, వాటి లక్షణాలు కనిపిస్తే తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గూగులోత్ శేఖర్ నాయక్ సూచించారు. ఆదివారం స్థానిక వార్త ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ అతిసార (డయేరియా) సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకంగా మారవచ్చని సూచించారు. కలుషిత నీరు, ఆహారం, ఇన్ఫెక్షన్లు వంటి కారణాలతో ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. పిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కలుషిత నీరు, ఫుడ్ పాయిజనింగ్, అలర్జీలు, అసమతుల ఆహారం, బోవెల్ సిండ్రోమ్, మారిన వాతావరణం తదితర కారణాలు ఉంటాయని పేర్కొన్నారు. రోజుకు మూడు లేదా అంతకంటే ఎక్కువ నీళ్ళ విరోచనాలు, కడుపునొప్పి, వాంతులు, నిర్జలీకరణం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. మలంలో రక్తం, చీము, తీవ్ర నొప్పి, బరువు తగ్గడం, నీటి శాతం పడిపోవడం వంటివి ప్రమాదకర లక్షణాలు అని, ఇలాంటివి ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. చేతులు శుభ్రం చేసుకోవడం, శుద్ధి నీరు తాగడం, బయటి ఆహారాన్ని నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. అతిసారం వచ్చినప్పుడు హైడ్రేషన్ (నీటి తీసుకోవడం), న్యూట్రిషన్ (పోషకాహారం) కీలకమని, పిల్లలు, నవజాత శిశువులకు మరింత పానీయాలు అవసరమని, ఒక వారం కంటే ఎక్కువ కాలం ఉంటే అత్యవసర వైద్య సాయం తీసుకోవాలని సూచించారు. ఆహారం ఒక్కొక్కరి శరీరానికి భిన్నంగా స్పందిస్తుందని, తగిన మొత్తంలో పానీయాలు తీసుకోవాలని కోరారు.

## ఏమి తినాలి.. ఏమి తినకూడదు..

అతిసారం సమయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని వైద్యులు చెబుతున్నారు. యాపిల్స్, క్యారట్స్, కొవ్వు తక్కువ చేపలు, అన్నం ఇవి లక్షణాలు పెంచవని, డీహైడ్రేషన్‌ను నియంత్రిస్తాయన్నారు. కొవ్వు ఎక్కువ ఉండేవి, కారంగా ఉండేవి, నూనెలో వేయించినవి. ఆల్కహాల్, కాఫీ, కార్బొనేటెడ్ పానీయాలు, తీపి పదార్థాలు, పప్పులు, స్వీట్లు, చాక్లెట్లు, ఫైబర్ ఎక్కువ ఉండే బీన్స్, హోల్‌వీట్, వాల్‌నట్లు, ఆవకాడో, విత్తనాలు, గింజలు, డెయిరీ ఉత్పత్తులు, ప్రాసెస్డ్ ఫుడ్స్, ఫ్రక్టోస్ ఎక్కువ ఉండే పళ్ల రసాలు తీసుకోవాలని కోరారు. బ్యాక్టీరియా, వైరస్‌లు (రోటా వైరస్ వంటివి), ఫుడ్ అలర్జీలు, మందుల దుష్ప్రభావాలు, క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధులు కూడా అతిసారానికి కారణమవుతాయని, ముఖ్యంగా పిల్లల్లో రోటా వైరస్ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని సూచించారు. మొదట్లో మందులు వేసుకోకుండా శరీర రోగ నిరోధక వ్యవస్థను పని చేయనివ్వాలని, పరిస్థితి మెరుగుపడకపోతే వైద్య సాయం తీసుకోవాలన్నారు. క్రాన్స్ డిసీజ్ వంటి ఇన్ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్‌లతో బాధపడేవారు తమ ఆహార డైరీని మెయింటైన్ చేయాలని, ఆహార వంట, నిల్వ, సర్వింగ్ పద్ధతులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పరిశుభ్రత, సురక్షిత ఆహారం అతిసారాన్ని అరికట్టే మూల సూత్రాలు అన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా సందేహాలుంటే వైద్యులను సంప్రదించాలని కోరారు.

# జర్నలిస్ట్ సాంబపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి: గుర్రం రాజేష్

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో వెన్న బోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. ఈనెల 11న, కొనిజర్లలో వార్త సేకరిస్తున్న సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. పట్టణంలోని జెకె కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని పిఎసిఎస్ వద్ద యూరియా అందక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని ఈనెల11న, అడిగి తెలుసుకుంటున్న సాంబశివరావును పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఎటువంటి వివాదం లేనప్పటికీ టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు, జిల్లా కెమెరామెన్ నాగరాజు, టెక్నికల్ బాధ్యునిపై కేసులు బనాయించడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఆ క్రమంలో కొనిజర్ల లో కూడా యూరియా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాలను ప్రభుత్వానికి చేరవేసేందుకు బ్యూరో సాంబశివరావు ప్రయత్నం చేయడం నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని, తప్పులను ఎత్తిచూపుతూ వార్తలు ప్రసారం చేయడం సర్వసాధారణమే అన్నారు. అయినప్పటికీ ఆ విషయాలను మరిచిన పాలకులు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు రాజశేఖర్, సంతోష్, డానియల్, రాధాకృష్ణ, శేషు, నందు, వీరన్న, రవి, శివ, విజ్ఞాన్ తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**- నేడు ఆలయంలో టెండర్‌కంబహిరంగ వేలములు**

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**





మండలంలోని శ్రీకనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావులు పర్యవేక్షించినారు.

**- నేడు ఆలయంలో టెండర్‌కంబహిరంగ వేలములు**

పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం రోజున ఉదయం దేవస్థానమునకు చెందిన షాపులను, చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సు హక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుటకు లీజులు, లైసెన్సు హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకము, పాత షాపు నెం1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు, సీల్డ్ టెండర్‌కంబహిరంగ వేలం నిర్వహించబడునని ఈవోతెలిపారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్**

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



సంక్షేమ హాస్టల్స్ పని చేస్తున్న వర్క్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలని హాస్టల్స్ ముందు నిరసన తెలియజేస్తున్న డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్ ఆదివారం మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్లు 9 నెలల జీతాలు పెండింగ్ ఉండడంతో బ్రతకలేని పరిస్థితిలో సమ్మెకు కూర్చున్నారని అదేవిధంగా గతంలో 16,000 ఉండే డైలీ వేజ్ వర్కర్స్ జీతాన్ని నేటి రాష్ట్ర ప్రభుత్వం 11 వేల తగ్గించడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ కనీస వేతన 26,000 అమలు చేయకపోగా తిరిగి వారి జీతభత్యాలు తగ్గించడం సమంజసం కాదని అదేవిధంగా విద్యార్థులు లోపల వంట చేసేవాళ్ళు లేకపోవడంతో విద్యార్థులే స్వయంగా వంటలు చేసుకుని తినే పరిస్థితి నెలకొందని శనివారం ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు ఈరోజు ఉదయం 11 గంటలకు టిఫిన్ తినడం జరిగిందన్నారు. మధ్యాహ్నం భోజనం నాలుగు గంటలకు తింటున్నారని స్వయంగా విద్యార్థులు వండుకొని తినే పరిస్థితి ఈరోజు సంక్షేమ హాస్టల్లో నెలకొందని వంట వండే క్రమంలో విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ పీవో బాధ్యత వహించాలని ఈ సందర్భంగ డిమాండ్ చేస్తు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్ల సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని లేనిపట్ల రేపటినుండి ఉద్యమాన్ని మరింత ఉధృతి చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఇల్లందు మండల కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ యాకేష్, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ఆసుపత్రి బిల్లులతో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంల ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసు కున్నారు. దీంతో గుత్తా నర్సింహారెడ్డికి రూ. లక్ష, సుంకరి నర్సింహాకు రూ.60వేలు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యాయి. ఈ మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్ నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, బోయ స్వామి, ఎలిమినేటి హరి ప్రసాద్, అనంతుల శంకర్, మందుగుల కుమార్, బోయ లక్ష్మయ్య, గంగాపురం వెంకన్న, బోయ రాములు, మర్రి సత్తయ్య, కంబాలపల్లి లింగస్వామి, జనపాల నర్సింహా, అంతటి నాగరాజు, మాదగోని వెంకన్న, మాదగోని మహేష్, బొడ్డు యాదయ్య, వసుకుల శంకర్, పాకాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏట భారీ వర్షాలతో ముంపు

## అక్రమ నిర్మాణాలు గుర్తించాలి

## రాంజీ కుంట సర్వే చేపట్టాలి

## కాలువలో పూడికతీత చేపట్టాలి

## జనసేన మండల అధ్యక్షుడు రెహ్మాన్

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

ఏట వర్షాకాలంలో దమ్మపేట ప్రధాన కూడలి సహా నెమలి పేట, గాయత్రి నగర్ నీట మునుగుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని జనసేన మండల అధ్యక్షుడు ఎస్. కే. రెహమాన్ అన్నారు. గాయత్రి నగర్ పై భాగాన ఉన్న అప్పకుంట చెరువు కాలువ పూడిక తీసి రాంజీ కుంటలోకి నేరుగా వరద ప్రవాహం వెళ్లిలా అధికారుల చర్యలు చేప ట్టాలన్నారు. కొద్దిపాటి వర్షానికి పట్టణ కేంద్రం అతలాకుతలం అవుతుందని అధికారుల అనాలోచిత ప్రణాళికలు ముందుచూపు లేకుండా భారీ భవ నాలకు అనుమతులు ఇవ్వడంపై రెహమాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాంజీ కుంట చెరువు సర్వే నిర్వహించి అక్రమ కట్టడాలను తొలగిం చాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు



దెబ్బతిన్నాయని అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదన్నారు. నెమలి పేట, గాయత్రి నగర్, ప్రధాన రహదారి ముంపు కు గురవుతుంటే ప్రజల ఇబ్బందులకు ఎదుర్కొ ంటున్నారని దీనికి స్థానిక అధికారులే కారణమన్నారు. శనివారం కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారిపై నీరు నిలవడంతో గాయత్రీ నగర్లో ఇళ్ళు నీట మునిగాయని విషపురుగులు ఇళ్లల్లో కి ప్రవేశించయని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని కనీసం అధికారులు చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా భారీ కట్టడాలను నిర్మిస్తున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాంజీ కుంట ను అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే నేటికీ ఊసే లేదన్నారు. వర్షాకాలం ఎక్కడికి అక్కడ నీరు నిలవడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని, కనీసం అధికారులు గ్రామంలో బ్లీచింగ్ చల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. డ్రైనేజీలో పూడికతీత చేపట్టాలన్నారు. రాంజీ కుంటలోకి వస్తున్న వరద నీరు పారేందుకు వీలుగా వరద కాలువ పూడికతీత తీసి పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమస్యలపై ప్రజలతో కలిసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేపడుతామని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

*దమ్మపేట రూరల్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ



చేశారు. సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మొరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమానికి కట్టుబడి ఉందని అర్హులైన కుటుంబాలకు నేరుగా సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ఖర్చులకు కొంత సహాయకారిగా లబ్ధిదారులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బాల శ్రీధర్, కందుల వెంకటేశ్వరరావు, దొడ్డ భాస్కరరావు, బొగ్గం యోహుషూ వ, బొంతు రాజశేఖర్, దొడ్డ నరేష్, వాడపల్లి రామారావు, దొండపాటి రామారావు, స్వర్ణాల శ్రీను పాల్గొన్నారు.

# నేడు తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

వికలాంగుల పింఛను పెంచాలని డిమాండ్ చేస్తూ నేడు(సోమవారం) తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికిపోగు కాంతారావు మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులకు రూ.6వేలు, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళలకు రూ.4వేలు పింఛను పెంచాలని తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని వికలాంగులు, ఇతర పింఛను దారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలి

## మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం చెరువుమాధారం గ్రామంలో బిజేపి పార్టీ బూత్ స్థాయి కమిటి సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో



పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల వారి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. ప్రతీ బూత్ స్థాయి లో తప్పకుండా ప్రభుత్వ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అందుకు బిజేపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన చెప్పారు. ఈ నెల 17 న ప్రధాని మోడీ పుట్టిన రోజు వేడుకలను వాడ, వాడలా ఘనంగా ఖనిర్వహించాలని ఆయన అన్నారు. బిజేపి పార్టీ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయి గోవిందరావు, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి, కొండా హర్షవర్ధన్, గెల్లా గిరి, గెల్లా ప్రవీణ్, నాగార్జున, తేజావత్ శ్రీనివాస్, కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ కు పితృవియోగం.!

## నివాళులర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ.

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మండల బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తండ్రి సిరిగద్దే ముత్తయ్య అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మరణించారు. మరణ వార్త తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ముత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్,బోడ మంగీలాల్ నాయక్,సీనియర్ నాయకులు మందడి!!ఇజ్రాయిల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్!!తదితరులు పాల్గొన్నారు.






# దినసరి కార్మికుల విన్నూత నిరసన

## సమస్యల సాధనకై నేడు ఐటిడిఎ వద్ద ధర్నా

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో పనిచేసే దినసరి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా మూడవ రోజు ఆదివారం చేతిలో చిప్ప తో విన్నూత్నంగా నిరసన తెలిపారు. మండలంలోని



పెద్దగొల్లగూడెం, పార్కలగండి, అంకంపాలెం, చీపురుగూడెం కార్మికుల సమ్మె శిభిరం వద్దకు సిఐటియు మండల నాయుకులు కొప్పుల శ్రీను వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా శ్రీను మాట్లాడుతూ కార్మికుల సమస్యలను సహృదయంతో ఆలోచించకుండ వారు తీసుకుంటున్న వేతనం లో సగానికి పైగా తగ్గించి తీసుకొని పనిచేయమనడం దుర్మార్గం అని అన్నారు. కార్మికులు ఒకపక్క సమ్మె చేస్తుంటే మరో పక్క అదికారులు వంట నిర్వహణకు పోటి వర్కర్లను తీసుకుంటాం అనడం సమస్య లను మరింత జఠిలం చేయటమేనని అన్నారు. దినసరి కార్మికుల పట్ల ప్రభుత్వ నిరక్ష య్ వైఖరి కి నిరసనగా సోమవారం ఐటిడిఏ ఎదుట చేపట్టే ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మురహరి రఘు, రామలక్ష్మి మ్మ, బుచ్చయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

# దుర్గంగొల్లగూడెం పాఠశాలలో హిందీ దివాస్ దినోత్సవం

## హిందీ టీచర్‌లకు ఘన సన్మానం

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

హిందీ దివస్ దినోత్సవాన్ని మండల పరిధిలోని దుర్గంగొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు అయిన భూక్యా రమేష్, సపవత్



సువర్ణ కుమార్‌లకు సన్మానం చేసి వారి సేవలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల విద్యార్థులు హిందీ భాషపై వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు చదివి భాష ప్రాముఖ్యతను వివరించారు. హిందీ భాష భారత దేశానికి ఏకత్వానికి ప్రతీకమని, భాషల మధ్య బంధాన్ని పెంపొందించేదని ఉపన్యాసకులు పేర్కొన్నారు. హిందీ ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఒకరితో ఒకరు సులభంగా మిళితమవుతారని, జాతీయ స్థాయిలో అభివృద్ధికి తోడ్పడు తుందని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాం, రజాకార్లను గండగడలాడించిన గడల

**కొణిజర్ల సెప్టెంబర్ 14 ప్రభాత వార్త:**

నిజాంనిరంకుశత్వాన్ని , రజాకార్ల దాష్టికత్వాన్ని , భూస్వాముల ఆగడాలకు అంకుశం వలె ఎదురొడ్డి గడగడలాడించి పని చేసిన ఘనత కమ్యూనిస్టులదేనని భాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆదివారం మండల పరిధిలో తనికెళ్ళ గ్రామంలోని అమరజీవి కామ్రేడ్ గడల సీతారామయ్య స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి,నమస్కరించి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరావు అధ్యక్షత వహించగా భాగం హేమంతరావు మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు సాయుధ తిరుగుబాటు చేశారని దాని ఫలితమే హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని అన్నారు. నేటి పాలకులు ఆ ఉద్యమాన్ని హిందూ ముస్లిం గొడవలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చరిత్రను వక్రీకరించలేరని , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చింది రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి , మగ్దూం మొహియుద్దీన్ లని , షోయబుల్లాఖాన్ వంటి కమ్యూనిస్టులను రజాకార్లు చిత్రహింసలు పెట్టారని , ఇది హిందూ



ముస్లిం పోరాటమా అని ప్రశ్నించారు. నాడు కమ్యూనిస్టులు భూస్వాములు , జమిందార్లు , దేశ్ముఖ్ లకు వ్యతిరేకంగా సాయుధపోరు బాట పట్టి పది లక్షల ఎకరాలను పంచిపెట్టారని, దున్నేవాడిదే భూమి అనే నినాదాన్ని నిరూపించి చూపారని పేర్కొన్నారు. ఇప్పటి బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టి దశాబ్దాలపాటు అధికారంలో ఉండాలని కుట్ర పన్నుతున్నదని , ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు ఆ కుట్రలను భగ్నం చేసి గడగడ లాడించారని అన్నారు. కామ్రేడ్ గడల సీతారామయ్య లాంటి , త్యాగధనులు, నిబద్ధతగల , నిజాయితీగల నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణలో అభివృద్ధిలో చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఖమ్మం కొత్తగూడెం తాలూకాల్లో పార్టీ స్థాపనకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. వేలాదిమంది నాయకులు కార్యకర్తలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులయ్యారని వారి ఆశయాల సాధనకు భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి జముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సమ సమాజ స్థాపనకు , అవినీతి రహిత సమాజ స్థాపనకు వారు నడుం బిగించాలని తెలిపారు. అనంతరం కొణిజర్ల మండల కేంద్రంలో కామ్రేడ్ దొండపాటి వెంకయ్య స్మార్త స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, పోటు కళావతి , దొండపాటి రమేష్ , సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, సహాయ కార్యదర్శులు స్వర్ణ రమేష్ మణిగ కోటేశ్వరరావు , మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య , తండు సోమయ్య , తోటపల్లి సీతారాములు, ఎస్ టి యు విశ్రాంత ఉపాధ్యాయులు కెఎల్ గోపాల్ రావు, విష్ణుమూర్తి , పొట్లపల్లి సీతారాములు , బానోత్ రామయ్య , గణేశ్వరం మాజీ సర్పంచ్ యాస శాంత కుమారి , గొడ్డుగొర్ల రాంబాబు , కొమ్మినేని వెంకయ్య, అడపా, బాబు , చింతల ఆదినారాయణ, యసా కళావతి తదితరులు పాల్గొన్నారు.




## మా రహదారులకు సీసీ ఏర్పాటు చేయండి

### చినుకు పడితే చిత్తడే

### పేరుపల్లి కెసిఆర్ కాలనీవాసుల గోడు

**కారేపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



మా రహదారి మార్గాలు బురదమయమై పాదచారులు సైతం నడవలేని దుస్థితిలో ఉన్నాయి మా సమస్యను అర్థం చేసుకొని రహదారి మార్గాలను సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం పాత కెసిఆర్ కాలనీ 20 కుటుంబాల వాసులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. కొద్దీ పాటి వర్షం పడిన రోడ్లు అన్నీ బురద మయం అయి నడిచే వీలు కూడా లేకుండా పోతుంది ప్రజాప్రతినిధులు నాయకులు కేవలం కాలనీ వాసులకి పరామర్శలు పలకరింపులు తప్ప పని చేసింది ? ఏమి లేదు అని కాలనీ వాసులు వా పోతున్నారు. ఇటీవల బుగ్గ వాగు కు ఒకేసారి వరద ఉధృతంగా రావడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు రాజకీయ నాయకులు మా సమస్యను పరిష్కరించడం లేదని పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటి కైనా పాత కెసిఆర్ కాలనీ నీ దృష్టిలో పెట్టు కొని తాత్కాలికంగా ఎర్రవరం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు

# రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

:కామేపల్లి సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో గుండా బిక్షం రెడ్డి భవన్ లో కాటినేని కృష్ణమూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ స మావేశం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పం డించిన రైతుకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్న సమయం లో యూరియా కోసం సొసైటీల దగ్గర బారులు తీరుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రైతుల సమస్య ల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్య వైఖరి వల్లనే రైతులకు



కష్టాలు వచ్చాయని అన్నారు.బిజెపి ప్రభుత్వం వల్లనే రైతులు కష్టాలు పడుతున్నారని భవిష్యత్తులో రైతుల గోషా తప్పక తగులుతుంది అన్నారు.భూభారతి ద్వారా రైతులు సాగు చేస్తున్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ జరిగింది.ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం తెలంగాణ సాయుధ పోరా ట అమరవీరురాలు ఐలమ్మ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,బాదావత్ శ్రీనివా స్,రాయల సత్యనారాయణ,బాలకృష్ణ, లావుడియా రామ,కిన్నెర రామచంద్రయ్య, వినుకొండ నాగేశ్వరరావు,దుగ్గి పాపారాణి, అరం లక్షి ్మ,ఎస్కె హుస్సేన్,వెంకటేశ్వర్లు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మల్లి బాబు



**కామేపల్లి, సెప్టెంబర్ 14ప్రభాత వార్త:**

సెంటర్ ఫర్ సైట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డా: హరి ప్రసాద్ నేతృత్వంలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఆరోగ్య శిబిరాన్ని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు.దాదాపు 200 మంది ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మానవ శరీరంలో కండ్లు ప్రధాన అవయవాలని, కళ్ల ను అశ్రద్ధ చేయకూడదని, మనం ఏ పని చేసినా కళ్ళు లేనిది చేయలేమని, ముఖ్యంగా షుగర్ వ్యాధి పీడితులు తరచుగా డాక్టర్ల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకుని, వారి సలహా మేరకు మందులు గాని, కళ్ళజోడు గాని వాడాలని సూచిం చారు. ముఖ్యంగా ఆహార విషయంలో శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. ఆరోగ్య శిబిరంలో వందల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించిన డాక్టర్లకు వారి సిబ్బందిని అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.డా. హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బయటకు వెళ్లి ఇంట్లోకి వచ్చిన వెంటనే కళ్ళను చన్నీటితో శుభ్రం చేసుకో వాలని, ముఖ్యంగా యువకులు సెల్ ఫోన్ల ను ఎక్కువగా చూడకూడ దని,అవసరమైన మేరకే ఉపయోగించుకోవాల ని,కంటిలో అతి సున్నితమైన రెటీనా పొర దెబ్బతినే అవకా శం ఉందని దీర్ఘకాలిక కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని, చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్ర మం లో సిబ్బంది రాజేష్,మారుతి,సుదీర్ బా నోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య,చల్ల మల్లయ్య, మేకల మల్లికార్జున్,పాటిబండ్ల ప్రసాద్, జక్కంపూడి వెంకటేశ్వ ర్లు,మామిళ్ళ చిన్న నరసయ్య గుండ్ల వెంకన్న,బత్తుల వెంకన్న పాల్గొన్నారు.

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

## టెండర్ కాంట్రాక్టర్లు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి..

**!వైరా రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనంలో ఉన్న గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం మండల పరిధిలో రెబ్బవరం బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు సొంత భవనం లేక అరకొర వసతులతో చదువులు సక్రంగా చదవలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం సొంత భావన నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మించాలని కోరారు.గురుకులాలకు సరఫరా చేసే సరుకులు





కాంట్రాక్టర్లు నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని ఎలాంటి అవకతవకలు లేకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతివారం గురుకులాలకు సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారు చెప్పిన సమస్యలను అక్కడి ప్రిన్సిపాల్ వార్డెన్ సంబంధించిన వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.బాలికలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారికి నిపుణులైన వైద్యులతో సకాలంలో వైద్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు ప్రభుత్వం చేపట్టాలని కోరారు, మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి మెనూ ప్రకారం అన్ని అందించాలని సూచించారు. పేద విద్యార్థులు సక్రంగా విద్య అందే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## అవోపా జిల్లా అధ్యక్షుడిగా రమేష్

**కోదాడ, సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అవోపా సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఇమ్మడి రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక గుడిగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకలలో రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ రమేష్ ను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు. గత సంవత్సరాలుగా కోదాడ అవోపాను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న రమేష్ను అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు.

# సీనియర్ నాయకునికి ఘన సన్మానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 14**

నార్కెట్పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మనుగడకు గత 40 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తూ నిత్యం పార్టీ కోసం శ్రమిస్తూ సీనియర్ బిజెపి నాయకుడిగా తనదంటూ ఒక ముద్ర వేసుకున్న మండల ఆర్ఎంపి, సీనియర్ కరసేవక్, పాల్వాయి భాస్కర రావు, భారతీయ జనతా పార్టీ అభివృద్ధితోపాటు నార్కెట్పల్లి మండల ఆర్యవైశ్యుల అభివృద్ధి కూడా ఎంతగానో కృషిచేసి మండల ఆర్యవైశ్య మహాసభకు గుర్తింపు తెచ్చిన నాయకులని నార్కెట్పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్ అన్నారు. మండల భారతీయ జనతా పార్టీ, మండల ఆర్యవైశ్యులు ఆయనకు రెండు కళ్ళుగా పార్టీని, ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి కి కృషి చేసి కాపాడి నిలబెట్టారు. సుదీర్ఘకాలంగా ప్రజాసేవ చేస్తూ ఎన్నో పదవులను అలంకరించి వాటికే అలంకారంగా తమ విధులను నిర్వర్తించి వన్నె తెచ్చారు ఆయన. భారతీయ జనతా పార్టీలో ఒక ఆర్ఎస్ఎస్ కరసేవగ్గా తన యాత్రను ప్రారంభించి మండల పార్టీ, జిల్లా పార్టీ, అదేవిధంగా నియోజకవర్గ నాయకులుగా సేవలను అందించారు. ఒకానొక సమయంలో జడ్పిటిసిగా



ఒంటరి పోరాటం చేసి, తాను బిజెపి పార్టీ ఉందని మండలానికి గుర్తింపు తెచ్చారు. అదేవిధంగా నార్కట్పల్లి ఆర్యవైశ్యుల కోసం దాతల సహకారంతో వాసవి భవానాన్ని అలుపెరగని పోరాటంతో నిలబెట్టి కృషి చేసి కట్టించి ఈరోజు అనేక కార్యక్రమాలను ఆర్యవైశ్యులంతా సామూహికంగా చేసుకోవడానికి ఒక సముదాయాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ పాల్వాయి భాస్కర్ రావు అని మండల ఆర్య వైశ్యులు, పార్టీ నాయకులు కొనియాడారు. నిత్యం ప్రజా సేవలో అంకిత మవుతూ జాతీయ జెండా ఆవిష్కరణకు ( జనగణమన ఉత్సవ సమితి), ప్రతినిత్యం తూచా తప్పకుండా పాల్గొంటూ, దేశభక్తి చాటుకుంటూ, రామమందిర నిర్మాణంలో కర సేవకులుగా పాల్గొన్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర జిల్లా నాయకులుగా గుర్తింపు పొందడమే కాకుండా, ఆర్.ఎం.పి వైద్యుడు గా నిర్భాగ్యులకు నిరు పేదలకు ఎంతో సేవ చేసిన పాల్వాయి భాస్కరరావు సరోజిని దంపతుల 56 వ పెళ్లిరోజు సందర్భంగా మండల ఆర్య వైశ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు ఆ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని, మరిన్ని సేవలు అందించేలా ఆ భగవంతుడు శక్తిసామర్థ్యాలను అందించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకులు దేవరశెట్టి నారాయణ, పాల్వాయి ప్రసాద్, వడ్డగోని రామలింగం, పల్లెర్ల నాగరాజు, నల్లగొండ నాగరాజు, పసునూరి సంపత్, వెంకన్న, గంప నాగభూషణం, నడింపల్లి శ్రవణ్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్య కర్తలు, మండల ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.

# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు : సీపీఎం నేతలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, మతోన్మాదశక్తులు వాస్తవాన్ని వక్రీకరిస్తున్నాయని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి, మృతవీరులను స్మరించు కున్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు నాయకులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటాన్ని హిందూ, ముస్లిం గొడవగా.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిత్రీకరిస్తుందని దుయ్యబట్టారు. ఈ పోరాటంలో 4 వేల మంది బలిదానం, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ, 3 వేల గ్రామాలకు విముక్తి లభించిందని వివరించారు. నిజాం రజాకారుల అండతో దొరల దౌర్జన్యాలు చేసిన కమ్యూనిస్టులు తలవంచలేదని, అన్ని వర్గాల ప్రజల ఐక్యంగా పోరాటం నిర్వహించారని గుర్తుచేశారు. బీజేపీ నేతలు ఈ చరిత్రను వక్రీకరించడం విడ్డూరమని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ




గుండ్రాంపల్లి చుట్టుపక్కల గ్రామాల్లో కాశీంరజ్వీ, సయ్యద్ మక్బూల్ అరాచకాలకు హద్దు లేకుండా పోవడంతో కమ్యూనిస్టు దళాలు వారి వెన్నులో వణుకు పుట్టించాయన్నారు. పేదల కోసమే ఎర్రజెండా పుట్టిందని, ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడేదే లేదని చెప్పారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, బొజ్జ చిన్న వెంకులు, మల్లం మహేష్, జిట్టా సరోజ, పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మారయ్య, కుమ్మరి శంకర్, ఆరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, ఐతరాజు నరసింహ, పంది నరేష్, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**కట్టంగూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త,**

ఈనెల 17వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పక్షం రోజులు కట్టంగూర్ మండలంలో సేవా కార్యక్రమములు చేయలని అందులో భాగంగా స్వచ్ఛాభారత్, మొక్కలునాటడం, దివ్యాంగులను సన్మానించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 17వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తన ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. అదేవిధంగా అక్టోబర్ 2వ తేదీన ప్రతి బూత్‌లో గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి నిర్వహించి వారి చిత్రపటాలకు పూల మాలాలు వేసి నివాలులు అర్పించాలన్నారు. ఈకార్యక్రమం లో జిల్లా నాయకులు గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజుగౌడ్, కట్టంగూరు మండల ప్రదాన కార్యదర్శి బసవోజు వినోద్ కుమార్, ఐతగోని శివ గౌడ్ , ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, జడిగల వీరస్వామి, బూత్ అధ్యక్షులు పెద్ది సతీష్, అంతటి రాజు, గంజి ఆంజనేయులు, జూలూరి నాగరాజ్, పబ్బు వినయ్, పర్నే సంతోష్ రెడ్డి, పోలోజు జలేంద్రాచారి, పబ్బు ప్రశాంత్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.






## గిరిజన ఆశ్రమ పాఠశాలల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**- సిపిఐ, ఏఐటీయూసీ**

*కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*



గిరిజన ఆశ్రమ పాఠశాలల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులకు ఆదివారం మూడవరోజు సిపిఐ, ఏఐటియుసి కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ పాత పద్ధతిలోనే ఆశ్రమ పాఠశాల కార్మికులకు అందించాలని కనీస వేతన చట్టం ప్రకారం 26,000 వేతనాలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని జిల్లాలో 18 ఆశ్రమ పాఠశాలల్లో 80 మంది కార్మికులు ఉన్నారని వారికి ఇబ్బంది పెట్టకుండా వేతనాలను అందించి వారిని ఆదుకోవాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ,టైం స్కేల్ చేయాలని జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలను అందించాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారికి పూర్తి వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి కోరికలన్నీ న్యాయమైనవే అని వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు , ఏఐటియుసి కార్మికులు మల్లయ్య, పిచ్చయ్య, భద్రయ్య,తోపాటు కార్మికులు రాఘవమ్మ, సత్యనారాయణ , సోనా, తదితరులు పాల్గొన్నారు.

## డీపీఎం యూనిట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నామ రఘురాం

*కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న డిస్టిక్ ప్రోగ్రామింగ్ యూనిట్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఖమ్మం జిల్లా కల్లూరూ మండలం చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన నామ రఘురాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగిన డిస్టిక్ ప్రోగ్రామింగ్ యూనిటీ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభలో రఘురామును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 2018 వ సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబలైసర్ గా నియమితులైన రఘురాం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని, అందరిని కలుపుకునే ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న సమ్మె

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14:*

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటినింజెంట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కిన్నెరసాని ఆశ్రమ పాఠశాల ఆవరణలో వర్కర్లు చేస్తున్న నిరవదిక సమ్మె ఆదివారం మూడవ కూడా కొనసాగింది. పర్మినెంట్, టైం స్కేల్ చేయాలని, అప్పటి వరకు కలెక్టర్ గెజిట్ ప్రకాంరం జీతాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలని అన్నారు.



# ప్రజలకు అధునాతన వైద్య సేవలందిస్తున్న ఎన్టీఆర్ ఫౌండేషన్

**ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి**

**ఉచిత వైద్య శిబిరం విజయవంతం**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) :*

పేద ప్రజలకు అధునాతన వైద్య పరమైన సేవలను అందిస్తున్నట్లు నేలకొండపల్లి ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవన్ (సిపియం కార్యాలయం) నందుసిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 33వ నెల నెలా వైద్య శిబిరం సంపూర్ణంగావిజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 153 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలోబిపి, షుగర్ తోపాటు మూత్రపిండాల వ్యాధులు, మూర్చ వ్యాధులు పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే 36 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100 కే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అని చెప్పారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ చేపడుతున్న ఉచిత వైద్య సేవల పట్ల ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆయన చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఎన్టీఆర్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు వీలుగా నిరంతరం కంప్యూటర్ శిక్షణ, అదే విధంగా రెండో విడత కుట్టు శిక్షణను త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సేవలు అందించిన ప్రముఖ వైద్యులు ఎం.బి.బి.ఎస్, ఎండి, డిఎం నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మురుకొండ వినోద్ బాబు, ఎంబిబిఎస్ ఎంబి డిఎం (న్యూరో ఫిజీషియన్ ), డాక్టర్ వినూష యలమద్ది, ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు) డాక్టర్ అడపా జయశ్రీ, ఎం.బి.బి.ఎస్ డాక్టర్ హస్నాద్ బాబా ,సేవలందించిన వాలంటీర్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోగులకు బిపి చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత లకు ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారందరికీ స్థానిక గ్రామ ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, సతీమణి స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు మాటూరి సుబ్రహ్మణ్యం దంపతులు అల్పాహార వితరణ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి. రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కొంగర నారా యణరావు, వాలంటీర్ లు మంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్క రరావు , సిహెచ్.భాస్కర రెడ్డి. కొత్త సోమశేఖర్ , దండా సైదారావు, షేక్ జమాల్ పాషా, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జున్ రావు,డి.నాగేశ్వరరావు, వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.








## కూసుమంచి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

*కూసుమంచి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం పలు గ్రామాల్లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ



ఉపేందర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. చౌటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల మల్లయ్య కుమారుడు సాయి ఇటీవలే మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్ళి నూకల మల్లయ్యను పరామర్శించారు. అనంతరం పెరికసింగారం గ్రామంలో తిప్పని భుజంగారెడ్డి, ఆవుల మురళీలు, దేవునితండా గ్రామానికి చెందిన బానోతు రాందాస్ అనారోగ్యం బాధపడుతుండగా వారి ఇండ్లకు వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

**పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి,సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పైనంపల్లి గ్రామంలో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. గ్రామానికి చెందిన మల్లెల ఉపేంద్ర చారి, శైలజ దంపతుల కుమార్తె నూతన పట్టు వస్త్రాల అలంకరణ కార్యక్రమానికి హాజరైన కందాళ ఉపేందర్ రెడ్డి చిన్నారులు శ్రావణి, భువన్, సాయి లను ఆశీర్వదించారు. అలాగే, ఆళ్ల శ్రీనివాసరావు, రాజేశ్వరి దంపతుల కుమార్తె వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని నూతన దంపతులు కావ్య, యశ్వంత్ లను ఆయన ఆశీర్వదించారు. అనంతరం, స్థానిక రైతులతో కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా అందుతుందా లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. పలు స్థానిక సమస్యల పై ఆయన ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, షేక్. హుస్సేన్ , కమదన ప్రవీణ్, శాఖమూరి సతీష్, అనగాని నరసింహారావు, కుండా శ్రీనివాసరావు, పగిడి కత్తుల రాంబాబు, కొండా కనకప్రసాద్, సిద్దయ్య, మాదాసు ఆదాం, కాసాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా అందజేత

*కూసుమంచి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు, గోపాలరావుపేట గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్నఆత్మీయ భరోసా కింద రూ.10వేల చొప్పున రూ.40వేలను కాంగ్రెస్



పార్టీ నాయకులు ఆదివారం అందజేశారు. ముందుగా చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భరోసా డబ్బులను అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, కాసాని వెంకన్న, లక్ష్మయ్య, ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.జుజ్జులరావుపేటలో..కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవలే మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శీనన్న ఆత్మీయ భరోసా డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని వారు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చెన్నా మోహన్, శేఖర్ రెడ్డి, జిల్లపల్లి ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాలకు ఆర్థిక అండ: పీఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు.

*సెప్టెంబర్ 14(ప్రభాత వార్త)తిరుమలాయపాలెం :*

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమలాయపాలెం మండల పరిధిలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేసింది. తిరుమలాయపాలెం, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, అజ్మీర్ తండా, హైదర్ సాయిపేట, జోగులపాడు, చంద్రు తండా, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఏలువారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపేడ, సోలీపురం, కాకరవాయి, సుద్దవాగు తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, సుబ్లేడు, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, మేడిదపల్లి, తాళ్లచెర్వు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లోని 70 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది.కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పురోగతిలో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూ సేకరణ సమస్యలపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్14, ప్రభాత వార్త:** జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మందేవరపల్లి, నాగపూర్అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మందేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మేజర్ బ్రిడ్జి, వియుపి లు ఈ నవంబర్ లోగా, ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400 కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు నాగపూర్అమరావతి ప్యాకేజి1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాటం - ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14ః ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సద్ధస్సుకు అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజీపీడి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత, అస్మత్, ముక్తార్, మల్లయ్య, పి రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై సర్క్యులర్‌లు జారీ చేయనందున స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించాం

**- యాజామాన్యాన్ని, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న సర్కార్ సంఘం**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 14ః ప్రభాతవార్త:** సింగరేణిలో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసితో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంతవరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని శుక్రవారం హైదరాబాద్‌లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సెంట్రల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ జి. వీరస్వామి పేర్కొన్నారు. శనివారం శేషగిరి భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం కు లేఖలు రాయడం జరిగిందని, వాటి పై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ పా స్థాయి, ఒక సారి సిఅండ్ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై పనిగట్టుకొని అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్టీయుసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారుల ను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసి ని బద్నాం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యం పై ఐఎన్టీయుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్లు విజిలెన్స్ కేసులతో పాటు తదతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల కు తప్పుడు సంకేతాలు ఇచ్చి ఆందోళన కు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కార్మికుల అండతో పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులు సాధించే దమ్ము, ధైర్యం ఒక్క ఏఐటియుసి కి ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే మొత్తం లాభాల్ని ప్రకటించి వాటిపై కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని ఏఐటియుసి సమ్మె కు పిలుపునిస్తుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు బ్రాంచ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, కొత్తగూడెం బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గట్టయ్య, కార్పొరేట్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సామల రాము, వైస్ ప్రెసిడెంట్ కే డబ్ల్యూ క్రిస్టఫర్, ఆఫీస్ బేరర్స్ నాగయ్య, ఎస్.కె హ్యూమయుమ్, సందేబోయిన శీను, బండారి మల్లయ్య పిట్ సెక్రటరీస్ అనంతలక్ష్మి జె రమేష్ రామ్ శంకర్ నరేష్ రాజేశ్వరరావు వేమన చారి సత్యనారాయణ బ్రహ్మచారి నరసింహ శ్యామ్ కుమార్ పల్నాటి ప్రశాంత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, సెప్టెంబర్14, ప్రభాత వార్త :** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్!!బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు. ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఏ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిష్కారం

**పోలీస్ కమిషనర్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త** జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 712, ఈ పెట్టి కేసులు 775, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు 2972, మైనర్ డ్రైవర్ కేసులు8, సైబర్ కేసులు 158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షి దారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలోని అన్ని గనుల్లో ప్రమాదశాత్తు మరణాలకు రూ.25 లక్షలకు ఎక్స్‌గ్రేషియా పెంపు

**- బిఎంఎస్ జాతీయ నాయకుడు, కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషి ఫలితం**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14ఃప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన 2024 డిసెంబర్ 17న న్యూఢిల్లీలో నిర్వహించబడిన బొగ్గు గనుల భద్రతపై స్టాండింగ్ కమిటీ 49వ సమావేశంలో, భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ప్రతినిధి కె. లక్ష్మారెడ్డి పలు ముఖ్య సూచనలు చేశారు. బొగ్గు తవ్వకం సహజంగానే ప్రమాదకరమైందని, బొగ్గు ఉత్పత్తి ప్రతి సంవత్సరం పెరుగుతున్న కొద్దీ కార్మికులలో ఆందోళన మరియు ఒత్తిడి మరింతగా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా సమగ్ర స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక భద్రతా ప్రణాళికలు రూపొందించాలి అని ఆయన సూచించారు. అలాగే, గనుల్లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సరైన మద్దతు అందించడానికి ప్రస్తుతం ఉన్న ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 50 లక్షల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా అన్ని బొగ్గు కంపెనీలలో పరిహార విధానాలు ఒకే మాదిరిగా వర్తింప చేయాలని కూడా కోరారు. ఉదాహరణకు - ఎన్ఎల్‌సీఐఎల్ ప్రమాదంలో మరణించిన 3 మంది ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం కూడా ఇవ్వబడలేదు. ఎస్‌సీసీఎల్ మాత్రం కేవలం 10 లక్షలు మాత్రమే అందించారు. ఇలాంటి అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరంతర పోరాట ఫలితంగానే, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచినందుకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేస్తోంది. అదే విధంగా ఈ పెంపు సింగరేణి లో కూడా తక్షణమే అమలు చేయాలని.. సింగరేణి కాల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది . అంతేకాదు, కార్పొరేట్ బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఉద్యోగికి ఉచితంగా ఒక కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని కోల్ ఇండియాలో అమలు చేయించడం కూడా అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) చేసిన దీర్ఘకాల పోరాటానికి లభించిన సత్ఫలితమేనని ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ - కార్యదర్శి, టి.ఎస్. పవన్ కుమార్ - స్టాండింగ్ కమిటీ సభ్యులు, యాదగిరి సత్తయ్య - అధ్యక్షులు, అప్పాని శ్రీనివాస్-వర్కింగ్ ప్రెసిడెంట్, యాతపతి సారంగపాణి-ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.